# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 7

గురువారం, మే 18, 2023

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## జూన్ 12 నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

### టైం టేబుల్ విడుదల



హైదరాబాద్: ఈ నెల 9వ తేదీన ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలు విడుదలైన విషయం తెలిసిందే. ఈ పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థుల కోసం జూన్ 12 నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నట్లు ఇంటర్మీడియట్ బోర్డు బుధవారం ప్రకటించింది. ఈ మేరకు పరీక్షల టైం టేబుల్‌ను కూడా విడుదల చేసింది. ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు పరీక్షలను నిర్వహించనున్నారు.



## ఇది 100% నిజం..

# 100 సీట్లు ఖాయం

**చెప్పినట్టు చేస్తే అందరికీ 50 వేలపైనే మెజార్టీ**

**ఎక్కువ శాతం సిట్టింగ్ శాసనసభ్యులకే మళ్లీ సీట్లు**

**ఎమ్మెల్యేలు పిల్లలకోడిలా అందరినీ కలుపుకొని పోవాలె**

**పూర్తిస్థాయిలో నియోజకవర్గాలకు పరిమితం కావాలి**

**తెలంగాణ తెచ్చింది, స్వరాష్ట్రాన్ని అభివృద్ధి చేసింది మనమే**

**గుజరాత్ మాడల్ బోగస్.. దేదీప్యంగా తెలంగాణ మాడల్**

**అందుకే మహారాష్ట్రలో బీఆర్ఎస్‌కు విశేష ఆదరణ**

**బీఆర్ఎస్ సమావేశంలో పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్**

**దశాబ్ది ఉత్సవాల్లో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపు**

హైదరాబాద్, మే 17 : 'రాష్ట్రంలో మళ్లీ మనమే అధికారంలోకి వస్తున్నాం. ఇందులో ఎవరికీ ఎటువంటి అనుమానం అక్కరలేదు. మనం కచ్చితంగా 95 ఉంచి 105 స్థానాలు గెలబోతున్నాం. నేను చెప్పినట్టు వింటే, అందరూ పనిచేస్తే.. ప్రతి ఒక్కరికీ 50 వేల కన్నా ఎక్కువ మెజారిటీ కచ్చితంగా వస్తుంది' అని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టంచేశారు. సర్వేలన్నీ తమకే అనుకూలంగా ఉన్నాయని ఆయన వెల్లడించారు. పదేండ్ల కాలంలో మనం అద్భుతమైన ప్రగతిని సాధించాం కాబట్టే ఈరోజున తెలంగాణ మాడల్‌ను దేశం కోరుకుంటున్నదని చెప్పారు. బుధవారం తెలంగాణ భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, పార్టీ రాష్ట్ర కార్యవర్గం, జడ్పీ చైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ చైర్మన్లు సహా పలువురు ముఖ్యనాయకుల సమావేశం జరిగింది.

రాష్ట్రం ఆవిర్భవించక ముందు.. ఆ తర్వాత పదేండ్లలో వివిధ రంగాల్లో తెలంగాణ సాధించిన ప్రగతిని సీఎం కేసీఆర్ వివరించారు. అనతికాలంలోనే తెలంగాణ దేశానికి ఎలా రోల్‌మాడల్ అయ్యిందో ఆవిష్కరించారు. చేసిన పనులనూ బీఆర్ఎస్ శ్రేణులు పూర్తిస్థాయిలో చెప్పుకోవటం లేదని అన్నారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇలా అన్ని స్థాయిల్లో పార్టీ ప్రతినిధులంతా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. 'మనశక్తిని ఏకీకృతం చేసుకోవాలె. ఎంపీలు, ఎమ్మెల్సీలు, జడ్పీచైర్మన్లు, రాష్ట్రస్థాయి కార్పొరేషన్ల చైర్మన్లు.. ఇలా అందరితో ఎమ్మెల్యేలు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలె' అని సీఎం పేర్కొన్నారు. ఏ నియోజకవర్గంలో

- మిగతా 2వ పేజీలో

### 95 నుంచి 105 సీట్లు గ్యారెంటీ

వచ్చే ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలకే గరిష్ఠంగా సీట్లు అని సీఎం కేసీఆర్ ప్రకటించారు. 'మనం కచ్చితంగా 95 నుంచి 105 స్థానాలు గెలవబోతున్నాం. ఇందు లో ఎవరికీ అనుమానాలు, అపోహలు అక్కరలేదు. సర్వేలన్నీ మనకే అనుకూలంగా ఉన్నాయి. నేను చెప్పినట్టు చేస్తే 50 వేల మెజారిటీ గ్యారెంటీ' అని కేసీఆర్ స్పష్టంచేశారు. పదేండ్లలో మనం చేసిన పనులు చెప్పుకోవటం లేదని, ఇప్పటి నుంచి అలా ఉండకూడదని సూచించారు. నియోజకవర్గాలవారీగా ఎమ్మెల్యేలు పదేండ్ల ప్రగతి ప్రస్థానాన్ని ఆవిష్కరించే కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. నిత్యం ప్రజల్లో వారి సమస్యలను చిత్తశుద్ధితో మనసుపెట్టి పరిష్కరిస్తే ఎవరినైనా తప్పక ఆదరిస్తారని కేసీఆర్ ఉదహరించారు. రాజకీయాలు అంశాలవారీగా చేయాలే కానీ చిల్లరమల్లర విషయాలపై కాదని చెప్పారు. కుత్సిత మనసుతో రాజకీయాలు చేయకూడదన్నారు.



## ప్రారంభోత్సవ ఆఫర్..
## ఈ-గరుడ బస్సు ఛార్జీల తగ్గింపు

హైదరాబాద్: వాయు కాలుష్యాన్ని నివారించేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎలక్ట్రిక్ ఏసీ బస్సులను ప్రారంభించిన విషయం తెలిసిందే. హైదరాబాద్-విజయవాడ రూట్‌లో 'ఈ-గరుడ' పేరుతో ఎలక్ట్రిక్ బస్సులను నడుపుతున్నారు. కొత్త బస్సుల ప్రారంభం సందర్భంగా నెల రోజుల పాటు ఈ-గరుడ బస్సుల్లో ఛార్జీలు తగ్గిస్తున్నట్టు రంగారెడ్డి రీజియన్ మేనేజర్ శ్రీధర్ తెలిపారు. మియాపూర్ నుంచి విజయవాడకు రూ.830గా నిర్ణయించిన ధరను రూ.760కి, ఎంజీబీఎస్ నుంచి విజయవాడకు రూ.780గా ఉన్న టికెట్ ధరను రూ.720కి తగ్గిస్తూ ఆదేశాలు ఇచ్చినట్టు వెల్లడించారు.



## సుప్రీంలో అవినాష్‌కు దక్కని ఊరట

దిల్లీ: మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ముందస్తు బెయిల్ వ్యవహారంలో తెలంగాణ హైకోర్టు వెకేషన్ బెంచ్ తన పిటిషన్‌ను విచారించేలా ఆదేశించాలని కోరారు. ఈ మేరకు సర్వోన్నత న్యాయస్థానంలో ఆయన పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను సీజేఐ ధర్మాసనం ముందు అవినాష్ తరఫు లాయర్లు ఈరోజు మెన్షన్ చేశారు. అయితే అవినాష్‌కు సుప్రీంలో ఊరట దక్కలేదు. విచారణ తేదీని సీజేఐ ధర్మాసనం ఖరారు చేయలేదు. విచారణ అత్యవసరమైతే రాతపూర్వక అభ్యర్థన ఇవ్వాలని.. దాన్ని పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ సూచించారు.

ఈ హత్య కేసు దర్యాప్తులో మంగళవారం నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. విచారణకు హాజరుకావాలని ఈ కేసులో సహనిందితుడు, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి సీబీఐ అధికారులు ఇది వరకే నోటీసులు జారీ చేశారు.

## తెలంగాణ వినోద రంగంలోకి వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ: మంత్రి కేటీఆర్



న్యూయార్క్ : న్యూయార్క్‌లో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్‌తో డిస్కవరీ ప్రతినిధులు భేటీ అయ్యారు. టెలివిజన్, చలనచిత్రం, స్ట్రీమింగ్, గేమింగ్‌లో విభిన్నమైన కంటెంట్, బ్రాండ్‌లు, ఫ్రాంచైజీల పోర్ట్‌ఫోలియోకు ప్రసిద్ధి చెందిన గ్లోబల్ మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మేళనం వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ తెలంగాణ వినోద రంగంలోకి ప్రవేశిస్తుంది. ఈ మేరకు వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ తెలంగాణ వినోద రంగంలోకి ప్రవేశిస్తోంది. తెలంగాణ వినోద రంగంలోకి డిస్కవరీ రావడం సంతోషకరం అని పేర్కొన్నారు. క్రియేటివిటీ, ఇన్నోవేషన్ హబ్‌గా ఐడీసీ(అంతర్జాతీయ అభివృద్ధి కేంద్రం)ని డిస్కవరీ ఏర్పాటు చేస్తుందన్నారు. మొదటి ఏడాదిలోనే 1200 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని కేటీఆర్ తెలిపారు.

## పల్నాడు జిల్లాలో ఆటోను ఢీకొన్న లారీ..

# ఆరుగురు మృతి



**మరో ఏడుగురికి తీవ్ర గాయాలు**

**మృతులది నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం నర్సాపురం**

**మిరప కూళ్లకు వెళ్తుండగా ఘటన**

**కూలీల మృతిపై సీఎం కేసీఆర్ దిగ్భ్రాంతి**

హైదరాబాద్, మే 17/దామరచర్ల: ఏపీలో బుధవారం తెల్లవారుజామున ఆటోను లారీ ఢీకొట్టడంతో నల్లగొండ జిల్లాకు చెందిన ఆరుగురు గిరిజన కూలీలు దుర్మరణం చెందారు. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. మిరప కాయ ఏరేందుకు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నది. మృతులు, క్షతగాత్రులది నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం నర్సాపురం గ్రామం. ప్రమాద ఘటనపై సీఎం కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, క్షతగాత్రులకు రూ. లక్ష ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. క్షతగ్రాతులకు మెరుగైన వైద్యం అందించేలా చూడాలని మంత్రి జగదీశ్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే భాస్కర్‌రావును సీఎం కేసీఆర్ ఆదేశించారు. వివరాల్లోకి వెళితే.. గుంటూరు జిల్లా దాచేపల్లి మండలం పులిపాడు గ్రామంలో మిరపకాయలు ఏరేందుకు నర్సాపురం నుంచి 23 మంది కూలీలు బుధవారం తెల్లవారుజామున ఆటోలో బయలు దేరారు. వాడపల్లి సరిహద్దు కృష్ణానది వంతెన దాటిన తర్వాత ఏపీలోని దాచేపల్లి మండలం పొందుగుల వద్ద ఎదురుగా వేగంగా వస్తున్న లారీ వీరి ఆటోను ఢీకొట్టింది. ఆటో పల్టీలు కొట్టింది. ఆటోలో ఉన్న ఇస్లావత్ మంజుల (26), భూక్యా పద్మ (28), మాలోతు కవిత (30), ఇస్లావత్ పార్వతి (44), భూక్యా సోని (48), వద్యా సక్రి (49) అక్కడికక్కడే మృతిచెందారు. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఆటో బయల్దేరిన అర్ధగంటలోనే ఈ ప్రమాదం

- మిగతా 2వ పేజీలో



క్రికెట్ ఆడుతున్న బండి సంజయ్

## రూ.వందల కోట్ల ప్రజాధనంతో సొంత డప్పు కొట్టుకుంటారా?

**బీజేపీ వార్తలు రాయొద్దని ప్యాకేజీలు ఇస్తారా?**

**5 నెలల్లో ఈ సర్కారును ప్రజలే నిషేధిస్తారు**

**ముఖ్యమంత్రికి దమ్ముంటే..**

**శాఖల వారీగా శ్వేతపత్రం విడుదల చేయాలి: బండి సంజయ్**

హైదరాబాద్, మే 17: తెలంగాణలో సబ్బండ వర్గాలు అల్లాడుతుంటే.. రూ.వందల కోట్ల ప్రజాధనంతో కేసీఆర్ సొంత డప్పు కొట్టుకుంటున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మండిపడ్డారు. రూ.వందల కోట్ల ప్రకటనలు ఇస్తున్నారని ప్రభుత్వానికి మీడియా బాకా ఊదితే సామాన్య ప్రజలను ఏమైపోతారని ప్రశ్నించారు. బీజేపీ ఎదుగుతుంటే ఓర్వలేక తమ పార్టీ వార్తలు రాయొద్దంటూ ప్యాకేజీలు ఇచ్చే దుస్థితికి కేసీఆర్ చేరుకున్నారన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దళితబంధు పేరుతో కమీషన్లు వసూలు చేస్తున్నారని కేసీఆరే చెప్పారు..

- మిగతా 2వ పేజీలో

## రియల్ టాక్
### KK కాలమ్

గద్దర్ బాగా ఆవేశపడుతున్నడు
సర్కారు పై మండిపడుతున్నడు

తానే మును ముందు నడుస్తడట
దొరల భూములు దున్నిస్తడట
నాగళ్ళను సిద్దం చేయిస్తడట

కేసీఆర్ పై పోటికి దిగుతడట
ఆయనను ఓడించి తీరుతడట

డైలాగులు చూడు ఎంత భారీ!
విఠల్  నీ వల్ల కాదులే.....సారీ!!

– కత్తెరశాల కుమారస్వామి
కవి, రచయిత, జర్నలిస్టు

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
గురువారం 18 మే 2023



## చదువుపై ఆసక్తిని పెంచేందుకు నిర్వహిస్తున్న తొలిమెట్టుతో సత్ఫలితాలు: మంత్రి సబితా

హైదరాబాద్: చదువులో వెనుకబడ్డ విద్యార్థులకు వినూత్నంగా భోదిస్తు చేపట్టిన తొలిమెట్టు కార్యక్రమంతో సత్ఫలితాలు వస్తున్నాయని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం మండల పరిషత్ సమావేశ మందిరంలో సర్పంచ్ లతో విద్యా శాఖ ఉన్నతాధికారులు, చదువులో వెనుకబడ్డ వారికి ఎన్జీవోల సహకారం, స్థానికంగా చదువుకున్న యువత సహకారంతో చేపట్టనున్న కార్యక్రమంపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో విద్యా శాఖలో మార్పులు తీసుకువస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లోని 1 నుంచి 5వ తరగతి వరకు చదువులో వెనుకబడ్డ విద్యార్థులకు విన్నూతంగా భోదిస్తూ చేపట్టిన తొలిమెట్టు విజయవంతం అయిందన్నారు. కరోనా సమయం(%జశీతీశీఅఱ జూవతీఱశీ%)లో విద్యకు దూరమైన పిల్లల్లో చదువు పట్ల ఆసక్తి పెరిగేలా నూతన బోధన పద్ధతులతో తొలిమెట్టును నిర్వహిస్తున్నామని వెల్లడించారు.

## పల్నాడు జిల్లాలో ఆటోను ఢీకొన్న లారీ.. ఆరుగురు మృతి

(మొదటి పేజీ తరువాయి)

జరిగింది. గాయపడ్డ వారిని పోలీసులు గురజాల ఏరియా దవాఖానకు తరలించారు. ఆరుగురి మృతదేహాలను పోస్టుమార్టం నిమి త్తం అదే దవాఖానకు తీసుకెళ్లారు. ఒకే ఊరికి చెందిన ఆరుగురు చనిపోవడంతో నర్సాపురంలో విషాదఛాయలు అలుముకున్నాయి. లారీ డ్రైవర్ నిద్రమత్తులో వేగంగా నడపడంతోనే ప్రమాదం జరిగిందని పోలీసు లు భావిస్తున్నారు. ఎమ్మెల్యే భాస్కర్‌రావు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. బాధిత కుటుంబాలను పరామర్శించారు. తక్షణ సహాయం కింద ఒక్కో కుటుంబానికి రూ.పదివేలతోపాటు వైద్య ఖర్చులకు మరో రూ.50 వేలు అందజేశారు.

## రూ.వందల కోట్ల ప్రజాధనంతో సొంత డప్పు కొట్టుకుంటారా?

(మొదటి పేజీ తరువాయి)

మళ్లీ దళితబంధు గొప్పదని పత్రికల నిండా ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. బుధవారం హైదరాబాద్‌లోని నిజాం కాలేజీ మైదానంలో "ఖేలో భారత్.. జీతో భాగ్యనగర్" పేరిట నిర్వహించిన క్రీడా పోటీలను తిలకించడానికి వచ్చిన సంజయ్.. మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ సర్కారుపై ధ్వజమెత్తారు.

### 'తాగుడు ఊగుడు' పథకంతో..

ప్రజా సమస్యలపై, ప్రభుత్వ తప్పిదాలపై ప్రశ్నించే మీడియాను కేసీఆర్ ప్రభుత్వం నిషేధిస్తోందని సంజయ్ అన్నారు. మరో 5 నెలలు ఆగితే... తెలంగాణ ప్రజలే కేసీఆర్ సర్కారును నిషేధించబోతున్నారని జోస్యం చెప్పారు. కేసీఆర్‌కు దమ్ముంటే.. తన పాలనలో చేసిన అభివృద్ధిపై శాఖల వారీగా శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఖేలో ఇండియా పేరుతో బీజేపీ ప్రాతినిధ్యం వహిస్తున్న అన్ని పార్లమెంట్ నియోజకవర్గాల్లో క్రీడల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. "ఖేలో ఇండియా.. జీతో భాగ్యనగర్" నినాదంతో బీజేపీ పనిచేస్తుంటే.. కేసీఆర్ మాత్రం "తాగుడు.. ఊగుడు" పథకంతో "పీలో తెలంగాణ.. పిలావో తెలంగాణ" నినాదంతో గల్లీగల్లీలో మద్యాన్ని ఏరులై పారిస్తున్నారని దుయ్యబట్టారు. బంపర్ ఆఫర్ పేరుతో మందు రేట్లు తగ్గించి తాగుడును మరింత ప్రోత్సహిస్తున్నారన్నారు. మళ్లీ కేసీఆర్ అధికారంలోకి వస్తే స్విగ్గీ, జొమాటో మాదిరిగా ఇంటింటికీ మద్యాన్ని పంపిణీ చేస్తారని మండిపడ్డారు. బీజేపీ అధికారంలోకి వస్తే పేదలకు ఇళ్లు కట్టిస్తాం.. ఉచితంగా వైద్యం అందిస్తాం.. పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇస్తాం.. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందిస్తామని హామీలు గుప్పించారు. "అవసరం లేకపోయినా ఉన్న సచివాలయాన్ని కూలగొట్టి కేసీఆర్ కొత్తది కట్టుకున్నడు. ప్రగతిభవన్ కట్టుకున్నడు. హైకోర్టు తిడితే ఏపీకి పారిపోయినోడిని పట్టుకొచ్చి సల హాదారు కొలువిచ్చిండు" అని దుయ్యబట్టారు. యువత బీజేపీ చేస్తున్న పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

### కర్ణాటక ఫలితాలు తెలంగాణకు సంబంధంలేదు

కర్ణాటక ఎన్నికల ఫలితాలకు తెలంగాణకు ఏం సంబంధమని సంజయ్ ప్రశ్నించారు. "ఏ రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను బట్టి అక్కడి ప్రజలు తీర్పు ఇస్తారు.. దుబ్బాక, జీహెచ్‌ఎంసీ, హుజూరాబాద్, మునుగోడు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రాలేదు. ఈటల రాజేందర్ మా జాతీయ నాయకత్వాన్ని కలిస్తే తప్పేముంది? కేసీఆర్.. సొంత పార్టీ నాయకులను కూడా కలవరు. రాజాసింగ్‌పై సస్పెన్షన్ ఎత్తివేయాలని హైకమాండ్‌కు అప్పీల్ చేశాం" అని అన్నారు.

## కట్నం తీసుకుంటే డిగ్రీ రద్దు!

**తెలంగాణలో కేరళ తరహా విధానం.. రాష్ట్ర మహిళా కమిషన్‌కు ప్రతిపాదన**

**విధి విధానాలపై కమిషన్‌లో కసరత్తు.. కట్నం తీసుకోబోమని హామీపత్రం ఇస్తేనే కేరళలో విద్యార్థులకు వర్సిటీల్లో అడ్మిషన్**

హైదరాబాద్, మే 17: 'నేను వరకట్నం తీసుకోను.. ఇవ్వను.. ప్రోత్సహించను..' ఇది కేరళలో విశ్వవిద్యాలయాల్లో ప్రవేశ సమయంలో ప్రతి విద్యార్థి ఇవ్వాల్సిన హామీ. ఈ మేరకు స్వీయ అంగీకార పత్రంపై విద్యార్థులు సంతకం చేయాల్సి ఉంటుంది. దీనికి తోడు తల్లిదండ్రుల సంతకం కూడా తీసుకున్న తర్వాతే విద్యార్థులకు యూనివర్సిటీల్లో, కళాశాలల్లో ప్రవేశం లభిస్తుంది. భవిష్యత్తులో వారు వరకట్నం అడిగినా, తీసుకున్నా పోలీసులతో పాటు యూనివర్సిటీకి కూడా ఫిర్యాదు చేయవచ్చు. దీనిపై వర్సిటీ వాస్తవాలు తెలుసుకుని, ఆరోపణలు నిజమని తేలితే సంబంధిత వ్యక్తుల డిగ్రీని శాశ్వతంగా రద్దు చేస్తుంది. కేరళ విశ్వవిద్యాలయాలకు కులపతిగా వ్యవహరిస్తున్న గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ రెండేళ్ల క్రితం ఈ విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నారు. కేరళలో తీవ్ర చర్చనీయాంశమైన ఈ విధానాన్ని మన రాష్ట్రంలోనూ అమలు చేసే దిశగా కసరత్తు సాగుతోంది. వరకట్న వేధింపుల కేసులు దేశంలో ప్రతి ఏటా పెరుగుతున్నాయని కేంద్ర గణాంక శాఖ విడుదల చేసిన 'వుమెన్ అండ్ మెన్ ఇన్ ఇండియా-2022' సర్వే వెల్లడించింది. దేశవ్యాప్తంగా గృహహింస కేసులు పెరుగుతుండగా ఈ జాబితాలో 50.4 శాతంతో తెలంగాణ రెండో స్థానంలో ఉండడం గమనార్హం. 75 శాతంతో అసోం మొదటి, 48.9 శాతంతో ఢిల్లీ మూడో స్థానంలో ఉన్నాయి. గృహహింసలో అత్యధిక కేసులు వరకట్న వేధింపులకు సంబంధించినవే ఉంటున్నాయి. దీనిపై ఆందోళన వ్యక్తం చేసిన కేంద్రం... ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్రాలను కోరింది. ముఖ్యంగా వరకట్నం, మహిళలపై జరుగుతున్న నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించింది.

## ఇది 100% నిజం..
# 100 సీట్లు ఖాయం

(మొదటి పేజీ తరువాయి)

ఏం జరుగుతున్నదో అన్నీ తనకు తెలుసునని, ప్రతి అంశాన్ని తాను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నానని కేసీఆర్ చెప్పారు.


### గుజరాత్ మాడల్ బోగస్

గుజరాత్ మాడల్ బోగస్ అని ఇవ్వాళ దేశమంతా గుర్తించిందని, అదే సమయం లో తెలంగాణ మాడలే దేశానికి శరణ్యమని చెప్పుకోవటం ప్రతి తెలంగాణ బిడ కు గర్వకారణమని సీఎం కేసీఆర్ చెప్పా రు. ప్రధాని మోదీ దేశాన్ని మోసం చేస్తున్నాడని నిప్పులు చెరిగారు. 'ఔరంగాబాద్‌లో ఒక ఐఏఎస్ ఆఫీసరే తెలంగాణ మా డలే శరణ్యమని బహిరంగ ప్రకటన చేసిం డు. ఇదీ తెలంగాణ సాధించిన అద్భుత విజయం. సూర్యాపేటలోనో, కామారెడ్డిలోనో లేదా మరో తెలంగాణ ప్రాంతంలో సభలు పెట్టుకుంటే వేలాదిమంది ప్రజలు రావడం సహజం. కానీ మహారాష్ట్రలోనూ అదే తరహాలో ప్రజలు మనకు బ్రహ్మరథం పడుతున్నారంటే దానికి బలమైన కారణం మనం ఆచరించి చూపించిన మాడల్. దీన్నిమనం బాగా చెప్పుకోవాలి. ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి' అని కేసీఆర్ పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశా రు.

తెలంగాణ సాధించిన ఈ అపూర్వ ఘనతను చూసి మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ వంటి అనేక రాష్ట్రాలు ఆశ్చర్యపోతున్నాయన్నారు. మన ప్రతిభను, విజయాలను ఇతర రాష్ట్రాలవాళ్లు గొప్పగా చెప్పుకుంటున్నారని కానీ, మనం చేసిన పనులను చెప్పుకోవటంలేదని సీఎం కేసీఆర్ అన్నా రు. 'దేశంలో గుణాత్మక మార్పు రావాలె. అందుకోసమే మనం బయల్దేరాం' అని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. అదే క్రమం లో కాంగ్రెస్ పార్టీ అనుసరించిన విధానాలనూ ఆయన తూర్పారబట్టారు. 'చెత్త కాంగ్రెస్.. 60 ఏండ్లల్ల దేశానికి ఏం చేసిం ది?' అని ప్రశ్నించారు. 'నెహ్రూ జమానాలో పంచవర్ష ప్రణాళికలు అమలు చేసి కొంతలో కొంత చేసిండు. ఆ తరువాత ఎవరూ ప్రణాళికాబద్ధంగా దేశాన్ని ముం దుకు తీసుకుపోవాలని ఆశించలేదు' అని ఆయన పేర్కొన్నారు.

### ప్రజలే మనకు భగవద్గీత, వేదాలు

ఎమ్మెల్యేలు పిల్లలకోడిలా వ్యవహరించాలని, అందరినీ కాపాడుకోవాల్సిన బాధ్యత వారిపై ఉన్నదని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని అన్నిస్థాయిల ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ ముం దుకు సాగాలని ఆయన ఎమ్మెల్యేలకు సూచించారు. అదే క్రమంలో పదేండ్ల కాలం లో మనం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. 'మన బాస్‌లు తెలంగాణ ప్రజలే. వాళ్లే మనకు భగవద్గీత, వేదాలు' అని ఆయన అన్నారు. ప్రజల మనసులను ప్రేమతో గెలవాలన్నారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనాలు చాలా నియోజకవర్గాల్లో అద్భుతంగా జరిగాయని, కొన్నిచోట్ల మాత్రం అనుకున్నంతస్థాయిలో జరగలేదని చెప్పారు.



## బాసర, యాదాద్రిలో హిమాన్షు

బాసర, యాదగిరిగుట్ట, మే, 17: ముఖ్యమంత్రి కేసీఆర్ మనువడు, కేటీఆర్ కుమారుడు హిమాన్షు రావు బుధవారం బాసరలో సరస్వతి అమ్మవారిని, యాదాద్రిలో లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్నారు. ఈ రెండు ఆలయాల్లో ఆయన తన స్నేహితులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆయన హైదరాబాద్ నుంచి నిర్మల్ జిల్లా బాసరకు వచ్చారు. గోదావరి వంతెన వద్ద ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ఇతర అధికార పార్టీ నాయకులు హిమాన్షుకు స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఆయన్ను ఆలయం వరకు తీసుకొచ్చారు. ఆలయ ప్రధాన ప్రవేశ ద్వారం వద్ద మంగళ వాయిద్యాల నడుమ హిమాన్షుకు అర్చకులు స్వాగతం పలికారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్న ఆయన అరగంటపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## చర్చకు సిద్ధమా

**పాలమూరు-రంగారెడ్డిపై మంత్రి నిరంజన్‌రెడ్డికి భట్టి విక్రమార్క సవాల్**

**ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెబుతారని వెల్లడి.. యాత్రకు నేడు విరామం**



నవాబ్‌పేట, మే 17: పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై మేధావులు, నిరుద్యోగులు, ప్రజలందరి సమక్షంలో జడ్చర్ల నడిగడ్డలో చర్చకు తాను సిద్ధమని, మీరు వస్తారా? అని సీఎల్‌పీ నాయకుడు భట్టి విక్రమార్క మంత్రి నింజన్‌రెడ్డికి సవాల్ విసిరారు. ఆయన చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలంలో బుధవారం రెండో రోజు కొనసాగింది. బుధవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైన పాదయాత్ర వేంకటేశ్వర తండా, జంగమాయపల్లి, మొర్రంబావి, అమ్మాపూర్, దర్పల్లి, గురుకుంట గ్రామాల్లో మధ్యాహ్నం వరకు కొనసాగింది. సాయంత్రం గురుకుంట నుంచి నవాబ్‌పేట, యన్మనగండ్ల, కొత్తప్లాట్ల కాలనీ మీదుగా రాత్రి రుక్కంపల్లికి చేరుకుంది. సోదరుడు మల్లు రవి, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు జీ ఎంఆర్, పీసీసీ ఉపాధ్యక్షులు ఎర్రశేఖర్, పీసీసీ ఒబేదుల్లా కొత్వాల్, పీసీసీ ప్రధాన కార్యదర్శులు సంజీవ్ ముదిరాజ్, అనిరుధ్‌రెడ్డి, ప్రదీప్ గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి దుశ్యంత్‌రెడ్డి, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు జమీర్ అక్తర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి బంగ్ల రవి, ఎంపీటీసీ తులసిరాం, కొల్లూర్ ఖాజ పాత్రలో పాల్గొన్నారు. అన్ని వర్గాలతో మమేకమవుతూ, వారి ఇబ్బందులు తెలుసుకుంటూ పాదయాత్ర ముందుకు సాగుతోంది. బుధవారం రాత్రి నవాబ్‌పేట మండల కేంద్రంలో జరిగిన రోడ్ షోలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని, త్వరలో ప్రజలు గుణపాఠం చెబుతారని అన్నారు.




## ఇతర రాష్ట్రాల మద్యం తెలంగాణలో అమ్మడం నేరం : మంత్రి శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్: తెలంగాణలో ఇతర రాష్ట్రాలకు సంబంధించిన మద్యం బాటిళ్లు కనిపిస్తున్నాయని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో గత వారం రోజుల నుంచి ఇతర రాష్ట్రాలకు చెందిన 1330 మద్యం బాటిళ్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారని మంత్రి పేర్కొన్నారు. గోవా, హర్యానా నుంచి లేబుల్స్ లేని మద్యం బాటిళ్లను ఇక్కడికి అక్రమంగా తీసుకొచ్చి విక్రయిస్తున్నారని తెలిపారు. అనుమతి లేకుండా ఇతర రాష్ట్రాల మద్యం రాష్ట్రంలో అమ్మడం నేరం అని మంత్రి స్పష్టం చేశారు. డిపోల నుంచి సరఫరా అయిన మద్యం మాత్రమే సురక్షితమైందని మంత్రి పేర్కొన్నారు. మద్యం మాఫియాపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా చాకచక్యంగా వ్యవహరించిన ఎక్సైజ్ అధికారులను మంత్రి అభినందించారు.

## ఆరోగ్య తెలంగాణ దిశగా బస్తీ దవాఖానాలు

### రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్



కరీంనగర్ (వాయిస్ టుడే) పట్టణాల నుండి పల్లెల వరకు సత్వర వైద్యసహాయాన్ని అందించి ఆరోగ్య తెలంగాణను సాధించే దిశగా బస్తీ దవాఖానాలను ఆచరణలోకి తీసుకురాడం జరిగిందని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. కరీంనగర్ జిల్లాకేంద్రంలోని పద్మనగర్ లో 21.30 లక్షలతో ఎర్పాటు చేసిన బస్తీ దవాఖానాను రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గతంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అంటేనే భయపడే రోజులుండేవని, ఇప్పుడు కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా సకల వసతులను, సదుపాయాలను ప్రభుత్వ ఆసుపత్రుల్లో కల్పించడంతో, ప్రజలకు ఎదైన వ్యాదివస్తే ప్రైవేటు ఆసుపత్రులకు కాదు ప్రభుత్వ ఆసుపత్రికే వెల్దాం అనేలా ప్రజల్లో ప్రభుత్వ వైద్యంపై బలమైన నమ్మకాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా, ఆదిశగా ప్రతి 10వేల మందికి ఒక బస్తీ దవాఖానాను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. బస్తీ దవాఖానాలో ఒక డాక్టర్, ఒక స్టాఫ్ నర్స్, ఒక నర్స్‌తోపాటు, మందులు, రోగనిర్ధారణ పరీక్షలు అందుబాటులో ఉంటాయన్నారు. బస్తీ దవాఖానాను ప్రారంభించిన అనంతరం మంత్రి, మేయర్ లు వైద్యపరీక్షలను చేయించుకున్నారు. తదుపరి బస్తీ దవాఖానాను ఆనుకొని ఏర్పాటు చేసిన యోగా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, మేయర్ వై. సునీల్ రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి లలితాదేవి, కార్పోరేటర్లు బోనాల శ్రీకాంత్, గందే మాధవి, గుగ్గిళ్ల జయశ్రీ, మున్సిపల్ కమీషనర్ సేవా ఇస్లావత్, తహసీల్దార్ వెంకట్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గోన్నారు.




## బలగం మొగిలయ్యకు 'దళితబంధు' పథకం కింద కారు పంపిణీ

హైదరాబాద్: ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ఎల్లవేళలా దళితులకు అండగా ఉంటుందని, ఇందుకు నిదర్శనమే బలగం సినిమాలో పాటలు పాడిన పస్తం మొగిలయ్య, కొమురమ్మ దంపతులకు దళిత బంధు పథకం కింద కారు పంపిణీ చేయడమేనని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బలగం సినిమాలో తమ పాట ద్వారా ప్రేక్షకులను మెప్పించిన పస్తం మొగిలయ్య, కొమురమ్మ దంపతులకు తెలంగాణ ప్రభుత్వం తరపున దళిత బంధు పథకం కింద కారును అందించారు.



## పండుగ వాతావరణంలో ఫిష్ ఫుడ్ ఫెస్టివల్: మంత్రి తలసాని

హైదరాబాద్ : వచ్చే నెలలో మృగశిర కార్తె సందర్భంగా ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌ను పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తుంది. మత్స్యశాఖ ఆధ్వరంలో జూన్ 8,9,10 తేదీలలో అన్ని జిల్లా కేంద్రాలలో ఈ ఫెస్టివల్ నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ బుధవారం బీ.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో మత్స్య శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

# ఘనాపూర్‌లో ఘనంగా గ్రామదేవతల జాతర

## హాజరైన ఎమ్మెల్యే జిఎంఆర్, శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి



పటాన్చెరు: గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే జాతరలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలని, వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.

పటాన్చెరువు మండల పరిధిలోని ఘనాపూర్ గ్రామంలో ఏర్పాటుచేసిన శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవంలో శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథులుగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి పెద్దపీట వేయడంతో పాటు, యాదగిరిగుట్ట, కొండగట్టు, వేములవాడ, ఏడుపాయల తదితర దేవస్థానాలను ప్రముఖ పుణ్యక్షేత్రాలుగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు సొంత నిధులతో 175 కు పైగా దేవాలయాలను నిర్మించినట్లు తెలిపారు. దేవాలయాలతో పాటు చర్చిలు, మసీదుల నిర్మాణాలకు సైతం సంపూర్ణ ఆర్థిక సహకారం అందిస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంగీత కచేరి అందర్నీ అలరించింది.

ఈ కార్యక్రమంలో పటాన్చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయకుమార్, జడ్పీటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కావ్యకాశి రెడ్డి, ఎంపీటీసీ నీనా చంద్రశేఖర్ రెడ్డి, భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాణిక్ రెడ్డి, మెరాజ్ ఖాన్, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## క్రీడల్లో ప్రతిభ కనబరచాలి

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### అమీన్పూర్ లో ఘనంగా సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం

అమీన్పూర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అమీన్పూర్ మండల పరిధిలోని పటేల్ గూడా గ్రామంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ బుధవారం లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. క్రీడల ద్వారా మానసిక ప్రశాంతత, శారీరిక దారుఢ్యం తో పాటు ప్రభుత్వ ఉద్యోగాల ఎంపికలో తగు ప్రాధాన్యత లభిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం మూలంగా గ్రామీణ స్థాయి క్రీడాకారులు నేడు జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో రాణిస్తున్నారని అన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న క్రీడా పోటీలకు సంపూర్ణ సహకారం అందించడంతోపాటు, ప్రతిభ కలిగిన క్రీడాకారులకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేవానందం, జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సునీత సత్యనారాయణ, సర్పంచులు కృష్ణ, నితీశా శ్రీకాంత్, భాస్కర్ గౌడ్, మాధవి రవి, లలిత మల్లేష్, మల్లేష్, సీఐ శ్రీనివాసులు రెడ్డి, అమీన్పూర్ మున్సిపల్ కమిషనర్ సుజాత, ఎంపీడీవో మల్లీశ్వర్, ఎంఈఓ రాథోడ్, సీనియర్ నాయకులు రాజు, జ్ఞానేశ్వర్, నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## జేఎన్ఎన్ యు ఆర్ఎం లబ్ధిదారులు కిరాయికి ఇవ్వడం సమంజసం కాదు

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్‌పల్లి: కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలాజీ నగర్ డివిజన్ లోగల జేఎన్ఎన్ యుఆర్ఎం కాలనీలో బుధవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శిథిలావస్థకు చేరుతున్న ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులతో ఆయన మాట్లాడుతూ ఈ కాలనీ ప్రాంతంలో ఇక్కడ ప్రధానంగా గత పాలకుల హయాంలో నాణ్యత లోపంతో నిర్మించిన భవనాలు పూర్తి శిథిలావస్థకు చేరి వర్షం వచ్చినప్పుడు నీరు ఇళ్లల్లోకి చేరడమే కాకుండా కూలిపోయే పరిస్తితి ఏర్పడిందని, దీంతో ఇక్కడ నివసిస్తున్న ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకుని వారికి తగిన పరిష్కారం చూపే విధంగా ఇళ్ల మరమ్మతుకు పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. గత కాంగ్రెస్ పార్టీ హయాంలో ఈ ఇండ్లు పూర్తి నాణ్యత లోపంతో నిర్మించడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని, ఇక్కడ ప్రజలకు ఎటువంటి కష్టం రాకుండా చూసుకునే బాధ్యత నాదేనని హామీ ఇచ్చారు. అలాగే ఈ ఇండ్లను కిరాయికి ఇచ్చి వారు వేరే ప్రాంతంలో ఉంటే ఎవరైతే ఇంట్లో కిరాయికి ఉంటున్నారో వారికి ఇల్లు అప్పగిస్తామని గట్టిగా సందేశం ఇచ్చారు. నిరుపేదలని గుర్తించి వారికి ఇచ్చిన ఇండ్లలోనే వారు ఉండాలని, అలాంటి వారు కిరాయికి ఇచ్చుకోవడం సమంజసం కాదని హెచ్చరించారు. దీన్ని తీవ్రంగా పరిగణిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పగుడాల శిరీషా బాబురావు, డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, ఈఈ సత్యనారాయణ, డీఈ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



కంటోన్మెంట్ అసెంబ్లీ ఇంచార్జ్, మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్ మర్రి రాజశేఖర్ రెడ్డి,కీసర మండలం నర్సంపల్లి గ్రామంలో శ్రీ మహంకాళి విగ్రహ ప్రతిష్ఠ,బొడ్రాయి ఉత్సవాలలో పాల్గొని ఆ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ దర్గాదాయకర్ రెడ్డి,గ్రామ సర్పంచ్ పెంటచరి, ఉపసర్పంచ్ శ్రీనివాస్,కో ఆప్షన్ సభ్యులు ప్రభాకర్, సంజీవ్, వార్డుభ్యులు, సాయి,మధు, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

- వాయిస్ టుడే ప్రతినిధి- మేడిపల్లి



## డివిజన్ పరిధిలో సమస్యల పరిష్కారమే ధ్యేయం

### కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

బాలానగర్(వాయిస్ టుడే): ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా వసతుల కల్పన కోసం కృషి చేస్తున్నామని కార్పొరేటర్ ఆవువ రవీందర్ రెడ్డి తెలిపారు. బుధవారం డివిజన్ పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం సర్కిల్ సంబంధిత అధికారులతో కలసి డివిజన్ పరిధిలోని గీతానగర్, నవ జీవన్ నగర్ లో పాదయాత్ర నిర్వహించి స్థానికులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులకు, సంక్షేమ పథకాల అమలుకు సంపూర్ణంగా నిధులు మంజూరులో ఎమ్మెల్యే సహాయ సహకారంతో డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి పరచామని ఇప్పటికే 80 శాతం పనులు పూర్తి చేశామని మిగిలిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ రషీద్, ఎలక్ట్రికల్ ఏఈ మహమ్మద్ అక్బర్, వాటర్ వర్క్స్ మేనేజర్ అనిల్ కుమార్, పోలీస్ సిబ్బంది తో పాటు కాలనీ అసోసియేషన్ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఇతర అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ నేత రవికుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు

### ఎంపీ అరవింద్‌తో కలిసి రవి కుమార్‌తో కేక్ కట్ చేయించిన వడ్డేపల్లి రాజేశ్వర్ రావు



కూకట్ పల్లి: శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన బీజేపీ రాష్ట్ర యువ నాయకుడు రవికుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు బుధవారం మసీదు బండలోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో రవి కుమార్ ఆహ్వానం మేరకు కూకట్ పల్లి బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ తో కలిసి, రవి కుమార్ యాదవ్ తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ రావు మాట్లాడుతూ బీజేపీ యువనాయకుడు రవి కుమార్ యాదవ్ నిండు నూరేళ్లు ఇలాంటి పుట్టినరోజులు ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాజకీయాల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించి, భవిష్యత్తులో కీలక పదవులు చేపట్టాలని అభిలషించారు. అనంతరం వడ్డేపల్లిని రవి కుమార్ యాదవ్ ఎంపి అరవింద్, రాజేశ్వరరావు లనుశాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్తకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని రవి కుమార్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## బీఆర్క్ తొలి బ్యాచ్ విద్యార్థులకు వీడ్కోలు

పటాన్‌చెరు: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్లోని స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ తొలి బ్యాచ్ విద్యార్థులకు (2018–23 విద్యా సంవత్సరం) బుధవారం వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ ఐదేళ్లలో ఎంతో ఉద్విగ్నభరిత, ఉత్సాహపూరిత క్షణాలను గుర్తుచేసుకోవడానికి, స్నేహితులు, ఉపాధ్యాయులు, జూనియర్లతో వారు గడిపిన సమయాన్ని మననం చేసుకోవడానికి ఈ వీడ్కోలు వేదిక తోడ్పడింది.కిన్నెర సెమినార్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమం, స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డైరెక్టర్ సునీల్కుమార్ స్వాగతోపన్యాసంతో ప్రారంభమైంది. తాము నిర్వహించిన విభిన్న కార్యక్రమాలు, వర్క్షాప్లలో పాల్గొని, పరిపూర్ణతను పెంపొందించుకున్న విద్యార్థులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. 'ప్రయత్నించు, సేవ చేయి, వృ ద్ధిచెందు' అనే గీతం నినాదాన్ని ముందుకు తీసుకెళ్లి, బయటి ప్రపంచంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని చివరి ఏడాది విద్యార్థులకు ఆయన ఉద్బోధించారు.ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు, విద్య పూర్తిచేసుకుని బయటకు వెళుతున్న విద్యార్థులను అభినందించారు. చిత్తశుద్ధితో శ్రమిస్తే ఏదైనా సాధించవచ్చన్నారు.ఆటపాటలు, సినీగీతాలకు తగిన లయబద్ధ నృత్యాలు, పాటలు, స్కిట్లతో సీనియర్లకు జూనియర్ విద్యార్థులు వీడ్కోలు పలికారు. ఐదేళ్ల తమ అనుభవాలను ఈ వేదిక నుంచి సీనియర్లు పంచుకోవడంతో పాటు ఆపాత మధురాలను గుర్తుచేసుకున్నారు.



## డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి : మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్

కూకట్‌పల్లి: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూకట్ పల్లి ఎమ్మెల్యే శ్రీ మాధవరం కృష్ణారావు ఆదేశాలమేరకు మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ నిర్వహిస్తున్న పాదయాత్రలో భాగంగా రెండోవ రోజు డివిజన్ లోని మూసాపేట్ విలేజ్, అంబేద్కర్ నగర్, బాబు జగ్జీవన్ రామ్ నగర్, యాదవ బస్తీ, చైతన్య బస్తీలలో పాదయాత్ర నిర్వహించి స్థానికుల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డు ఆఫీస్ వెనుక గల్లీలో మ్యాన్ హోళ్ళు దెబ్బతిని డ్రైనేజీ నీరు బోరు బావి లోకి చేరుతుందని తెలిపారు. సమస్య విన్న వెంటనే శ్రావణ్ కుమార్ వాటర్ వర్క్స్ అధికారులకు ఫోన్ ద్వారా సమస్యను తెలపడంతో సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. వీలైనంత త్వరగా డివిజన్ లో దెబ్బతిన్న మ్యాన్ హోళ్ళకు మరమ్మతులు చేపట్టాలని, అంతేకాకుండా డ్రైనేజీ లో నుంచి తొలగించిన వ్యర్థాలను వెంటనే తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా అవసరమైన చోట రోడ్లకు ప్యాచ్ వర్క్ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబూ రావు, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, జిల్లా గోపాల్, కర్క రవీందర్, టి.శ్రీనివాస్, వేణు, తుకారాం, శివశంకర్, అరుణ్, వీరాచారి, దస్తగిరి, రమేష్, నవీన్, సుధాకర్, వినయ్, శ్యామల, లత తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తా

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

### బీజేపీ, కాంగ్రెస్ నుండి 100మంది బీఆర్ఎస్ పారీలో చేరిక

కూకట్ పల్లి: నియోజక అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తూ అనేక సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిత్యం ప్రజల మధ్యే మమేకమై ప్రజా సమస్యల పరిష్కారంలో ముందు నిలిచే ఎమ్మెల్యే కృష్ణారావు కృషిని చూసి కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో పలువురు కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ లో 100 మంది బీజేపీ, కాంగ్రెస్ కు చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి మరింత ఆకర్షితులై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకర్గం లో గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ అందించిన సహాయ సహకారాలతో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరిగాయని, అందుకు నిదర్శనం ఫ్లైఓవర్లు, అండర్ పాస్ బ్రిడ్జీలు, మంచినీటి సౌకర్యం, పార్కులు, ఓపెన్ జిమ్ లు అనేకంగా ప్రజల కళ్ళకు కనిపిస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానంగా రాజేంద్ర, నరసింహులు, ఉప్పు విజయ మోహన్, నిఖిల్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
గురువారం 18 మే 2023



## నేటి యువత న్యాయవ్యవస్థ గురించి తెలుసుకోవాలి

కరీంనగర్ (వాయిస్ టుడే): ఎడ్యుకేషన్ టూర్‌లో భాగంగా కరీంనగర్ లోని జస్టిస్ కొమురయ్య లా కాలేజీ విద్యార్థులు న్యూ ఢిల్లీలోనీ సుప్రీం కోర్టుకు కోర్ట్ అబ్జర్వేషన్‌కు వెళ్ళారు. సుప్రీం కోర్టులో కోర్టు పనితీరు, వివిధ జడ్జిల ,లైబ్రరీ హాలు తదితర అంశాలపై విద్యార్థులకు కోర్ట్ సిబ్బంది చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో థర్డ్ ఇయర్ స్టూడెంట్స్ దిలీప్ కుమార్ చంద్ర ప్రకాష్ రెడ్డి, ఆనంద్ భాస్కర్, రాధిక, దిలీప్ కుమార్, రజిత, కాలేజ్ ఫ్యాకల్టీ వీరా సుందర్ పాల్గొన్నారు. ఈ ఎడ్యుకేషన్ టూర్ లో పాల్గొన్న విద్యార్థులను ఫ్యాకల్టీని లా కాలేజీ ప్రిన్సిపల్ జలజా రెడ్డి, డైరెక్టర్ కృష్ణ ప్రసాద్ అభినందించారు.



## తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమైక్య రాష్ట్ర చైర్మన్గా పిట్టల రవీందర్ ఎంపిక

మక్తల్(వాయిస్ టుడే): నారాయణ పేట జిల్లా మక్తల్ మండలం కర్ని గ్రామంలో తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య" రాష్ట్ర చైర్మెన్‌గా. తెలంగాణ ఉద్యమ కారుడు, మత్స్యరంగ నిపుణుడు పిట్టల రవీందర్‌ను, వైస్ చైర్మన్ గా. గంగ పుత్ర సంఘాల సీనియర్ నాయకుడు దీటి మల్లయ్య నియమించిన సందర్భంగా కర్ని గ్రామంలో సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు

గాసం నర్సింహా మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షుడుగా సం రంగప్ప ఎంపీటీసీ లక్ష్మయ్య సొంతప్ప నర్సింలు హోన్మతు జి.వేంకటప్ప వేంకటప్ప రాము అంజప్ప పాడయ్య నర్సింహులు పాల్గొన్నారు.



## జీవనశైలిలో మార్పులుతో పర్యావరణాన్ని పరిరక్షించవచ్చు : జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే): పర్యావరణాన్ని పరిరక్షించడానికి వ్యక్తిగత, సామూహిక చొరవ అవసరమని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, మున్సిపల్ కమిషనర్, మిషన్ లైఫ్ నోడల్ అధికారి సమ్మయ్య, DWOలక్ష్మి రాజం, పోల్యూషన్ కంట్రోల్ బోర్డు సహాయ సైంటిస్ట్ కనక జ్యోతి లతో కలిసి మిషన్ లైఫ్' (Mission LIFE- లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్) కార్యక్రమ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని అన్నారు. 'రిడ్యూస్, రీయూజ్ అండ్ రీసైకిల్' అనే కాన్సెప్ట్ భారతీయుల జీవనశైలిలో సంవత్సరాలుగా ఒక భాగమని అన్నారు. వాతావరణ సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో మిషన్ లైఫ్ సహాయం చేస్తుందని పేర్కొన్నారు. వాతావరణ మార్పు కేవలం విధాన-సంబంధిత సమస్య అని, ప్రభుత్వాలు లేదా అంతర్జాతీయ సంస్థలు దీనికి సంబంధించి చర్యలు తీసుకుంటాయని అందరిలోనూ ఒక అవగాహన ఉందన్నారు. కానీ ఇప్పుడు ప్రజలు వాతావరణ మార్పుల ప్రభావాలను అనుభవిస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ జీవనశైలిలో కొన్ని మార్పులు తీసుకొస్తే పర్యావరణానికి మేలు జరుగుతుందని జిల్లా కలెక్టర్ అన్నారు.ం

## శ్రమ శక్తి అవార్డు గ్రహీతకు ఘనంగా సన్మానం

పెద్దపెల్లి (వాయిస్ టుడే): గోదావరిఖని ఈరోజు ఓసిపి 3 లో శ్రమశక్తి అవార్డు గ్రహీత చల్ల రవీందర్ రెడ్డిని మైనింగ్ స్టాప్ సూపర్వైజర్లు సన్మానించడం జరిగింది డి శ్రీనివాస్ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాదాసు రామ్మూర్తి పాల్గొని మాట్లాడుతూ.. మన తోటి సూపర్వైజర్ కు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మేడే శ్రమశక్తి అవార్డు రావడం చాలా సంతోషకరం అని అన్నారు చల్లా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ..శ్రమశక్తి అవార్డుతో నాపై ఇంకా భారం పెరిగిందని జీవితకాలం కార్మికుల సేవ కోసం పనిచేస్తానని ఈ యొక్క అవార్డుకు సహకరించిన కేటీఆర్ రు మల్లారెడ్డి కొప్పుల ఈశ్వర్ స్థానిక ఎమ్మెల్యే కోరు కంటి చందర్ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు బి వెంకటరావు మిర్యాల రాజి రెడ్డి కెంగర్ల మల్లన్న ఐలి శ్రీనివాస్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గొడుగు రాజయ్య మాటేటి గణేష్ కొవ్వూరు వెంకటేష్ బండ కృష్ణ కొత్త శంకరయ్య అక్రమ్ సురేష్ మోహన్ రెడ్డి బడావత్ సురేష్ నాగ ప్రసాద్ రాజారాం బి సురేష్ రవీందర్ జావిద్ తదితరులు పాల్గొన్నారు



## డ్రైనేజీ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే నరేందర్

వరంగల్ (వాయిస్ టుడే): వరంగల్ 12మోరీల సమిపంలో ఉన్న చిన్న బ్రిడ్జి దగ్గర జరుగుతున్న రోడ్లు,డ్రైనేజీ పనులను పరిశీలించారు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్... మాట్లాడుతు నాణ్యత ప్రమాణాలలో ఎలాంటి తేడా వచ్చినా ఉపేక్షించేది లేదు అనుకున్న సమయంలో పనులను పూర్తి చేయాలని అధికారులను హెచ్చరించారు ఈ కార్యక్రమం లో కార్పోరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్, డివిజన్ అధ్యక్షుడు మీరిపెల్లి వినయ్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## ధాన్యం కొనుగోలు కేంద్రం రైస్‌మిల్‌ను పరిశీలించిన సిపి రంగనాథ్

హనుమకొండ (వాయిస్ టుడే): కమలాపూర్ మండలంలోని గూడూరు గ్రామ శివారులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి రంగనాథ్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని పోలీసు కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించడంతో పాటు బీబీసీ కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులతో పోలీస్ కమిషనర్ ముచ్చటించారు ధాన్యం కొనుగోలు సమయంలో తీస్తున్న తరుగు వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అధిక మొత్తంలో తరుగు పేరుతో రైస్ మిల్లర్లు దోపిడీకి పాల్పడుతున్నట్లు రైతులు పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు రైతులు ఇచ్చిన ఫిర్యాదుతో ముచ్చర్ల నాగారం క్రాస్ రోడ్డు వద్ద ఉన్న సప్తగిరి రైస్ మిల్లులో పోలీస్ కమిషనర్ టాస్క్ ఫోర్స్ స్పెషల్ బ్రాంచ్ స్థానిక పోలీస్ అధికారులతో కలిసి ఆకస్మికతనికి చేపట్టారు ఈ తనిఖీల్లో ధాన్యం తూకం సమయంలో రైస్ మిల్ యాజమాన్యం రసీదులపై నమోదు చేసిన తూకం వివరాలు తరుగు వివరాలను పరిశీలించి రైస్ మిల్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు రైస్ మిల్లు పై చట్టపరమైన చర్యలు తీసుకోవలసింది అని పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులను ఆదేశించారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ చేవెళ్ల బ్రాంచ్ ద్వారా బీమా చెక్కు పంపిణీ




చేవెళ్ల (వాయిస్ టుడే): చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు నందు కాలే యాదయ్య చేతుల మీదుగా ఇటీవలే మరణించిన పోలేపల్లి బచ్చన్న వారి భార్య అయినా పోలేపల్లి వెంకటమ్మ గారికి 10,95,750 రూపాయల చెక్కును అందజేయడం జరిగింది అదేవిధంగా ప్రతినెల కుటుంబానికి4500 చొప్పున ప్రతినెల పెన్షన్ ఇవ్వడం జరుగుతుంది యొక్క పాలసీ చేయడం వలన ఆ కుటుంబానికి18,51,750 రూపాయలు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా ఇవ్వడం జరుగుతుంది కనుక ప్రతిఒక్కరూ జీవిత బీమా తప్పనిసరిగా తీసుకోవాలని వారి యొక్క కుటుంబ భద్రతను ఏర్పాటు చేసుకోవాలని ఎమ్మెల్యే కాలే యాదయ్య తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ఎంపీపీ విజయలక్ష్మి మండల ప్రెసిడెంట్ ప్రభాకర్ యూత్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ మార్కెట్ కమిటీ ఫయాజ్ మరియు శ్రీనివాస్ గౌడ్ యూత్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డీజీఎం నరేందర్ ,ఆర్ ఎం శ్రీనివాస్ ,ఏరియా మేనేజర్స్ హనుమంతు, సత్యనారాయణ, సురేష్ ,ఎంప్లాయిస్ హర్షవర్ధన్, రమేష్ ,నవీన్, డివోస్ శ్రీశైలం, జనార్ధన్, అశోక్,హరీశ్వర్ రెడ్డి ,హైమత్ ,ఎస్ ఓ లు తిరుపతి, ప్రవీణ్, అనిల్, యాదయ్య, అంజయ్య పాల్గొన్నారు.

## జిల్లాలో గంజాయి మత్తుపదార్థాల నిర్మూలనకు పట్టిష్ట చర్యలు

### గంజాయి అక్రమ రవాణా చేసిన,సేవించిన కఠిన చర్యలు తప్పవు : జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్




రాజన్న సిరిసిల్ల మే 17( వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లాలో గంజాయి అక్రమ రవాణా చేసిన,సేవించిన కఠిన చర్యలు తప్పవు అని,గంజాయి కేసులలో పట్టుపడిన నిందుతులకు కఠిన శిక్షలు పదేవిధంగా కృషి చేస్తామని,గత 15 రోజుల్లో 09 గంజాయి కేసులు నమోదు చేసి 27 మందిని అరెస్ట్ చేయడంతో పాటు 3 కిలోల 925 గ్రాముల గంజాయి సీజ్ చేయడం జరిగింది అని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు.


ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లాలో గంజాయి,మత్తు పదార్థాలు పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు జిల్లా పోలీస్ యంత్రంగం ప్రత్యేక ప్రణాళికలను ఏర్పాటు చేసుకొని మండలాల్లో, గ్రామాల్లో నిత్యం తనిఖీలు నిర్వహిస్తు ముందుకు సాగుతుంది అన్నారు.వివిధ జిల్లాల నుండి జిల్లాకు వచ్చే గంజాయి మూలలను,కీలక వ్యక్తులను గుర్తించి వారి పై కఠిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

యువత మాదక ద్రవ్యాలు అలవాటు పడకుండా అలాగే మాదక ద్రవ్యాలు ఎక్కడైనా అమ్మడం గాని సరఫరా చేయడం గాని జరిగితే వెంటనే వారిపై తగిన చర్యలను తీసుకోవాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారిచేయడం జరిగింది అని జిల్లా పరిధిలో గంజాయి రవాణా,విక్రయాలు జరిపి యువతను మత్తు పధార్థాలకు బానిసలను చేస్తే కేసులు నమోదు చేయడంతో పాటు పిడి ఆక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు..

గంజాయి మత్తులో ఎంతో మంది యువత వారికి తెలియకుండానే నేరాలకు పాల్పడి జైలుజీవితం గడుపుతున్నారు.గంజాయి,మత్తు పదార్థాలకు అలవాటు పడి యువత బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దన్నారు.గంజాయి, మరే ఇతర మత్తు పదార్థాలు అమ్ముతున్నట్లు రవాణా చేస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ కి లేదా డయల్100 కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన దృష్టి సారించాలని,గంజాయి కి అలవాటు పడి మనేయలేని స్థితిలో ఉన్న వారిని తమ వద్దకి తీసుకువస్తే మానసిక నిపుణులతో అవగాహన కల్పింస్తామన్నారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో,కలశాలలో గంజాయ ,మత్తు పధార్థాలకు అలవాటు పడకుండా అవగాహన కార్యక్రమాలు నిరహిస్తున్నామని అన్నారు.

## మిషన్ భగీరత నీళ్ల బిల్లు వసూళ్లపై ప్రజల అసహానం

**నల్లా కనెక్షన్ పై రూ.100 వసూలు**
**మున్సిపల్ తీర్మానం లేకుండా ఎలా వసూలు చేస్తారు**
**సమపాలన లేని నీళ్లకు బిల్లులేంటని నిలదీత**
**బిల్లుల వసూళ్లు ఆపాలని కోరుతున్న పట్టణ ప్రజలు**


వేములవాడ పురపాలక సంఘం
MISCELLANEOUS RECEIPT
మొదటి ప్రతి
M.F. No. 52 (Carbon)
022056903
తేది. 17/5/2023
శ్రీ ... 2-5-9 గారి నుండి
రూ. 100/- అక్షరాల ...
1-4-2023 నుండి 30-4-2023 వరకు మాత్రమే
... నిమిత్తం ముట్టినవి.
లెక్కబాపతు. 100/-
షరాబు లేక గుమాస్తా సంతకము. Commissioner Municipal Council Vemulawada.
హోదా.

వేములవాడ, మే 17( వాయిస్ టుడే): తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరత పథకం వేములవాడ పట్టణ ప్రజల అసహనానికి తావిస్తోంది. మిషన్ భగీరత పేరిట ఇంటింటికి నల్లా కనెక్షన్ తో ఉచిత మంచినీటి పంపిణీ చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం నిర్వహణ తీరును మాత్రం నీరుగారుస్తుంది. ఓ వైపు సమయపాలన లేని, అసంపూర్ణమైన, రంగు మారిన నీళ్లతో అసౌకర్యానికి గురువుతున్న ప్రజలకు మున్సిపల్ అధికారులు కొత్త చిక్కులు తెచ్చారు. ఇంటింటికి ఉన్న నల్లా కనెక్షన్ పై రూ.100 బిల్లు వసూళ్లకు తెరలేపడంతో ప్రజల అసహానానికి గురవుతున్నారు. దీనిపై ప్రజలకు ఏలాంటి ముందస్తు సమాచారం లేకుండా, మున్సిపల్ పాలకవర్గం ఏలాంటి తీర్మానం లేకుండా ప్రజలవద్ధ నుండి బిల్లుల పేరున డబ్బులు వసూళ్లు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా పట్టణ ప్రజలు. అస్తవ్యస్తమైన కనెక్షన్లు, నాణ్యత, సమపాలన లేని నీళ్లకు బిల్లులేంటని ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. కొన్ని చోట్ల ఇంకా పనులు కూడా పూర్తి కాలేదని, నీళ్ల పంపిణీ జరగడం లేదని, అలాంటప్పుడు బిల్లులు ఎలా వసూలు చేస్తారని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే బిల్లుల వసూళ్ల ప్రక్రియను అపాలని వేములవాడ పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వం మిషన్ భగీరత నీటిపై ప్రజల వద్ద నుండి బిల్లులు వసూలు చేయడం ఏమిటని బీజేపీ పట్టణాధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు అన్నారు.వసూలు చేసిన రశీదుపై ఏలాంటి నల్ల కనెక్షన్ నెంబర్ లేకుండా బిల్లులు వసూలు చేయడం ఏంటని ప్రశ్నించారు. రశీదుపై నల్ల నెంబర్ లేకపోవడం వల్ల ఒక్కొక్క ఇంటి కి రెండు మూడు నల్ల కనెక్షన్లు ఉండడంతో ఇంటి నెంబర్ పై ఎంతెంత వసూలు చేస్తున్నారో తెలియదు దీని వలన డబ్బులు కూడా దుర్వినియోగం అయ్యే అవకాశం ఉందన్నారు. కనుక దీనిపై జిల్లా కలెక్టర్, సంభందిత జిల్లా అధికార యంత్రాంగం వెంటనే చొరవతీసుకుని బిల్లుల వసూలు ప్రక్రియ ఆపాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు డిమాండ్ చేశారు

## తెలంగాణ కన్స్యూమర్ ఫోరం జిల్లా అధ్యక్షుడు కుంభాల రవీందర్



దుబ్బాక (వాయిస్ టుడే): సిద్దిపేట జిల్లా దుబ్బాక కన్స్యూమర్ వరం ఐడి కార్డులను బుధవారం దుబ్బాక ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో పలువురికి పంపిణీ చేశారు ఈ సందర్భంగా నూతన జిల్లా కార్యదర్శిగా బండి ధాభూలు, ఉపాధ్యక్షుడిగా రాగుల సతీష్ లను తెలంగాణ ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు అంబు రాథోడ్ రుద్రారం శంకర్ ఆదేశాల మేరకు ఏకగ్రీవంగా నియమించారు. ఈ సందర్భంగా కుంభాల రవీందర్ మాట్లాడుతూ... సిద్దిపేట జిల్లాలో వినియోగదారులు ఎదుర్కొంటున్న కల్తీ పదార్థాలను అరికట్టేందుకు కృషి చేస్తామన్నారు. అంతేకాకుండా ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తున్నారని సమాచారం అందించినట్లు అయితే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రానున్న రోజుల్లో కన్స్యూమర్ ఫోరం ఆధ్వర్యంలో ప్రతి గ్రామాన ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు .వనం రాజయ్య ప్రధాన కార్యదర్శి జి .అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# తూప్రాన్ డబుల్ బెడ్రూం ఇండ్లలో గందరగోళం

**వినాయక్ నగర్ గాంధీనగర్ రోడ్ కటింగ్ బాధితులకు తన ఇష్టం వచ్చిన వారికి రెండు పడక గదుల ఇల్లు కేటాయింపు.**

**నేనే రాజు నేనే మంత్రిని నన్ను ఎవరు ఏం చేస్తారు ?**

**తూప్రాన్ మున్సిపాలిటీ కీలక ప్రజా ప్రతినిధి హవా**

**మంత్రి హరీష్ రావు , జిల్లా కలెక్టర్ స్పందించి ప్రత్యేక టీం ఏర్పాటు చేసి**

**నిజమైన అర్హులకు డబుల్ బెడ్ రూమ్ కేటాయించాలి.**



(వాయిస్ టుడే - మెదక్ తూప్రాన్ )

మెదక్ జిల్లా ముఖ్యమంత్రి నియోజకవర్గం తూప్రాన్ పట్టణంలో ముఖ్యమంత్రి కేసీఆర్,పేదల పెన్నిధి మంత్రి హరీష్ రావు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీ లో పలు అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయని, డబ్బులు ఇచ్చిన వారికే, మరియు తన సొంత లాభాల కోసం డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయిస్తూన్నారని, మున్సిపాలిటీలో కీలక ప్రజా ప్రతినిధి వినాయక్ నగర్ గాంధీనగర్ రోడ్ కటింగ్ ఇల్లు కోల్పోయిన వారికి స్వార్ధ రాజకీయాలకు పాల్పడుతూ తన సొంత లాభం కోసం తన ఇష్టం వచ్చినవారికి ఇల్లు కేటాయిస్తూ

**నా ఇష్టం వచ్చిన వారికి ఇండ్లు ఇస్తా నన్ను ఎవరు ఏమి చేస్తారు?**

నేను ఇచ్చిన లిస్టు ల ఉన్నవారికి రెండు పడక గదుల ఇల్లు కేటాయింపు. అధికారులు ఇవ్వమని ఉకుం జారీ చేశారు. ఇందులో కూడా అప్పటినుండి టిఆర్ఎస్ పార్టీలో ఉండి మంత్రి హరీష్ రావు నమ్ముకున్న వారికి అన్యాయం చేసిన మంత్రి అండదండలతో ఆందోళమెక్కి మంత్రి హరీష్ రావును నమ్ముకున్న వారికి తీవ్ర అన్యాయం చేస్తున్న మున్సిపాలిటీ కీలక ప్రజా ప్రతినిధి.

**మున్సిపాలిటీలో ఆ నోట ఈ నోట గుసగుసలు..**

న్యాయబద్ధంగా రావలసిన ఇల్లు రాకపోవడంతో మంత్రి హరీష్ రావు స్పందించాలని తూప్రాన్ మున్సిపాలిటీ పై దృష్టి సారించాలని, మనో ఆవేదన చెందుతున్న రోడ్ కటింగ్ బాధితులు ఇందులో కొంత మంది నాయకుల, అధికారుల పాత్ర ఉందని ఆరోపించారు. కొందరు డబుల్ బెడ్రూం బాధితులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి హరీష్ రావు , నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని అధికారులను ప్రజాప్రతినిధులను ఆదేశించినప్పటికీ కొందరు స్వార్థ రాజకీయాలకు తన సొంత లాభాల కోసం మరికొందరైతే అమ్మమలకు ఆశపడి తూప్రాన్ మున్సిపాలిటీలో కీలక పదవి అనుభవిస్తున్న ప్రజా ప్రతినిధులు తమ ఇష్టం వచ్చిన వారి పేర్లు రాసుకోని లిస్ట్ అధికారులకు అందజేసి డబుల్ బెడ్ రూమ్ ఇప్పించుకున్నారు. ఇది చినుకు చినుకు చాటై పేదల పెన్నిధి ఆరడుగుల బుల్లెట్ మంత్రి హరీష్ రావుకు ముఖ్యమంత్రి కేసి అర్ కు మాయని మచ్చ తెచ్చిన తూప్రాన్ ప్రజాప్రతినిధులు , అధికారులు. నిబంధనల ప్రకారం మొదటి విడతలో లాగా, రెండవ విడత డ్రా ఎందుకు తీయలేదని లబ్దిదారులు అధికారులను నిలదీస్తూ, తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ప్రభుత్వం కేటాయించిన రెండు పడకల ఇల్లు రాక తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి కంటతడి పెట్టుకున్న మహిళలు.

**తూప్రాన్ డబుల్ బెడ్రూం ఇండ్ల కేటాయింపులపై ఆర్టీఐ దరఖాస్తు**

తూప్రాన్ పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లలో 311 ఇండ్లు తొలి విడత 'డ్రా' పద్దతిలో పంపిణీ చేశారు. రెండవ విడత లో పంపిణీ చేయాల్సిన సుమారు 161 ఇండ్లను 'డ్రా' తీసి కేటాయించాల్సి ఉండగా, నిబంధనలకు విరుద్ధంగా దొంగ చాటుగా అమ్ముకున్నారని ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో రెండవ విడత కూడా పారదర్శకంగా 'డ్రా' తీయాలని బాధితులు ఆరోపించారు. బాధితులు హైకోర్టును ఆశ్రయించేందుకు రెడీ అయ్యారు. ఇందులో భాగంగా 25 అంశాలతో కూడిన ఆర్టీఐ దరఖాస్తు ను డిప్యూతహశీల్దార్ కు అందజేశారు. అనంతరం డబుల్ బెడ్ రూమ్ బాధితులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మా పేదల పెన్నిధి ఆరడుగుల బుల్లెట్ మాపై మంత్రి హరీష్ రావు కనికరించి మంచి న్యాయబద్ధమైన స్పెషల్ టీం ఏర్పాటుచేసి ఒకటి రెండు సార్లు చెక్ చేసి అన అర్హులను తొలగించి నిజమైన డబుల్ బెడ్ రూమ్ అర్హులకు ఇప్పించగలరని ముఖ్యమంత్రి కెసిఆర్ మంత్రి హరీష్ రావులకు నమస్కరిస్తూ మీడియాతో మాట్లాడుతూ తెలిపారు.



## కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలపై సింగరేణి డైరెక్టర్ ఇచ్చిన సర్కులర్ వెంటనే అమలు చేయాలి..!

పెద్దపెల్లి జిల్లా (వాయిస్ టుడే): గోదావరిఖని ఆర్ జీ వన్ డివిజన్ సీఎస్పీ రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో IFTU రాష్ట్ర నాయకులు తోకల రమేష్ హాజరై మాట్లాడుతూ.. సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరికీ ప్రతి నెల 7వ తారీకు లోపు వేతనాలు ఇవ్వాలని డైరెక్టర్ సర్కులేషన్ ఇచ్చినా కూడా అమలు అమలు కావటం లేదు సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికుల పట్ల తీవ్ర నిర్లక్ష్యాన్ని తో వేతనాలు అందక కాంట్రాక్టు కార్మికులంతా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది సింగరేణి యాజమాన్యం తక్షణమే జోక్యం చేసుకొని కాంట్రాక్టు కార్మికుల వేతనాలపై డైరెక్టర్ ఇచ్చిన సర్కిలర్ ను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆర్జీవన్ అధ్యక్షులు కొయ్యల శంకర్, మాట్ల సమ్మయ్య, బి చిన్నయ్య, జన్నారపు మధు, కొయ్యడ సురేష్, శనిగరపు కృష్ణ, గాజుల రమేష్, గంగుల వెంకటేష్, భూదారపు సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ముగిసిన సి ఎం కప్ క్రీడలు

పరకాల (వాయిస్ టుడే): మండలంలోని గత మూడు రోజులుగా జరిగిన సిఎం కప్ క్రీడలు బుధవారం జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా ముగిశాయి వాలీబాల్ ఆటో విన్నర్ గా నీరుకుల్లా రన్నర్ గా హౌసేబుజార్గ్ కబడ్డీలో విన్నర్ గా హౌసేబుజార్గ్ రన్నర్ గా నిలిచిన నీరుకుల్లా జట్టు. సభ్యులకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆత్మకూరు ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ మెడల్స్ అందజేశారు సర్టిఫికెట్లను జడ్పిటిసి కక్కేర్ల రాధిక రాజు కన్వీనర్ ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి తహశీల్దార్ సురేష్ కుమార్ ఎస్ఐ ప్రసాద్ అందజేశారు .ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిఎల్పిఓ భాస్కర్ ఎంపిఓ చేతన్ రెడ్డి ఏపీవో రాజిరెడ్డి పిడి గ్రేస్ పిఈటిలు శ్రీధర్ కిషన్ పంచాయతీ కార్యదర్శులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన ఎంపీ ప్రభాకర్ కృషి



దౌల్తాబాద్/ చేగుంట: అడుగడుగునా గుంతలతో అస్తవ్యస్తంగా ఉన్న దౌల్తాబాద్ చేగుంట రోడ్డుకు మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి కృషితో మహార్దశ రానుంది.. దౌల్తాబాద్ నుండి గొల్లపల్లి కరీంనగర్ మీదగా చేగుంట వెళ్లే బీటీ రోడ్డు భారీ వాహనాలు వెళ్లడంతో పూర్తిగా దెబ్బ తిన్నవి. కొన్ని ఏళ్లుగా నిధులు లేని తో పనులు జరగక పోవడంతో ప్రయాణికుల బాధలు అంతింత కావు.. విషయం తెలుసుకున్న ఎంపీ పంచాయతీరాజ్ శాఖ ఆధీనంలో ఉన్న ఈ రోడ్డును ఆర్ అండ్ బి శాఖకు బదిలీ చేస్తే రోడ్డు మరమాతులకు నిధులు త్వరగా వచ్చే అవకాశం ఉండటంతో సీఎం కేసీఆర్ కి విన్నవించారు ఎంపీ విజ్ఞప్తికి సీఎం కేసీఆర్ ఓకే చెప్పడంతో దౌలతాబాద్- చేగుంట రోడ్డును పంచాయతీరాజ్ శాఖ ఆర్ అండ్ బి శాఖ బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. అలాగే రోడ్డు నిర్మాణం కోసం రూ. 22 కోట్లు ఎంపీ కృషితో త్వరలో మంజూరు కానున్నాయి టెండర్లు ప్రక్రియ పూర్తి చేసుకొని త్వరలో పనులు చేపట్టానన్నారు ఎంపీ కృషితో 10.4 కిలోమీటర్ల బిటి రోడ్డుకు మహర్దశ రానుంది ఈ సందర్భంగా ఎంపీ కి దౌల్తాబాద్ చేగుంట మండలాల ప్రజలు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

## ప్లే స్లిప్స్ ఆధారంగా వేతనాలు చెల్లించాలి



మునగాల. మే 17(వాయిస్ టుడే): ఉపాధి హామీ చట్టం కింద క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న కూలీలకు ప్లేసిప్ల ఆధారంగా వేతనాలు చెల్లించాలని వ్యవసాయ కార్మికు సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు. బుధవారం మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో ఉపాధి హామీ కూలీల పని ప్రదేశాన్ని సందర్శించి ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు ప్లే షిప్ ఆధారంగా వేతనాలు పంపిణీ చేస్తే అవినీతికి అవకాశం ఉండదని అన్నారు ఏ పనికి ఎంత డబ్బు వస్తుందో ప్లే షిప్ ద్వారా కూలీలకు అర్థమవుతుందని తెలిపారు. పనులు చేసి నెలలు గడుస్తున్నా వేతనాలు సకాలంలో అందించట్లేదని విమర్శించారు.గతంలో పారలు గడ్డపార.. సమ్మర్ అలవెన్స్ మంచినీళ్ల బిల్లులు ఇచ్చేవారని ప్రస్తుతం సౌకర్యాలని రద్దు చేశారని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరచాలని ప్రయత్నిస్తుందని చట్ట రక్షణ కోసం కూలీలందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోంపంగు జానయ్య,వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు సిరికొండ నాగరాజు, తమలపాకుల రాములు, మల్లయ్య,ఉపాధి హామీ మెట్లు కూలీలు తదితరులు పాల్గొన్నారు.



## కేరళ రాష్ట్రంలో జరిగిన యదార్థ సంఘటన తీసిన సినిమా బాగుంది

**మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ**

గోదావరిఖని (వాయిస్ టుడే): గోదావరిఖని ఊర్వశి టాకీస్ లో మధ్యాహ్నం 2.00 గంటలకు కేరళ రాష్ట్రంలో జరిగిన యదార్థ సంఘటన, హిందూ అమ్మాయిలను ఉగ్రవాదులుగా మార్చడమే లక్ష్యంగా పనిచేసిన ఉగ్రవాద సంస్థలు కేరళలో చేసిన కార్యకలాపాలను కళ్లకు కట్టినట్టు చూపిస్తూ హిందూ అమ్మాయిలు లవ్ జిహాదిలో పడకుండా ఉండాలని తీసిన చిత్రమే ది కేరళ స్టోరీ ఈ చిత్రాన్ని ఆడపిల్లలు ఉన్న తల్లిదండ్రులు అందరూ చూడాలని ఉద్దేశంతో.. భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సోమారపు లావణ్య అరుణ్ కుమార్ ఊర్వశి థియేటర్ లో 2.00 గంటలకు హాల్ బుక్ చేసి అందరు విక్షించడం జరిగింది. ముఖ్యులు మాజీ ఎమ్మెల్యే మాజీ చైర్మన్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు సోమరపు సత్యనారాయణ మాట్లాడుతూ ఈ సినిమా చాలా బాగుంది దేశంలోనే ప్రజలందరూ రామగుండం నియోజకవర్గం లోని ప్రజలందరూ కుటుంబ సభ్యులతో చూడదగిన సినిమాని ప్రజలందరూ ఈ సినిమా తప్పకుండా చూడలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ పిడుగు కృష్ణ, ముదిరాజ్ కార్పొరేటర్ దుబాసి లలిత మల్లేష్, కాజీపేట శివాజీ, బాందారపు మల్లికార్జున్, మామిడి రాజేష్, రాపోలు కుసుమ కుమారి, మాతంగి రేణుక, గాండ్ల స్వరూప, మదరబోయిన సమ్మయ్య యాదవ్, నారాయణ చారి, కొమ్ము శ్రీను మామిడి వీరేశం భాష బోయిన వాసు భరత్ బుంగ మహేష్, అందే రాజ్ కుమార్, దాసరి కిషోర్, ఈదినూరి శ్రీకాంత్, తదితరులు ది కేరళ స్టోరీ సినిమా విశిక్షించారు.

# మల్లన్న సాగర్ నిర్వహితులకు తప్పుదోవ పట్టిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

**కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి**

**మల్లన్న సాగర్ వేరే అదనపు టిఎంసి పనులు వేరే కాంట్రాక్టర్లతో కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్న ఎమ్మెల్యే రఘునందన్ రావు**

**ఏ జీవో ప్రకారం రైతులకు 13 లక్షల పరిహారం ఇచ్చారు ఎంపీ రుజువు చేయాలి నిర్వాసితుల పక్షాన పోరాడింది కాంగ్రెస్ పార్టీ మాత్రమే**




దుబ్బాక (వాయిస్ టుడే) : మల్లన్న సాగర్ ప్రాజెక్టు ప్రారంభం నుండి చేస్తూ భూములు కోల్పోయిన రైతులకు పూర్తి పరిహారం ఇవ్వకుండా దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు. ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి లు నిర్వాసితులను తప్పు పట్టిస్తున్నారని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. బుధవారం తొగుట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఉప ఎన్నికల్లో మల్లన సాగర్ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు సిద్దిపేట, గజ్వేల్ ,మాధురి హరితహారం ఇవ్వాల్సి ఉందని చట్టాలను పక్కనపెట్టి కాంట్రాక్టర్లతో కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్నారు అని దీనిపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సైతం రైతులకు సిద్దిపేట . గజ్వేల్ మాధురి పరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అదనపు టిఎంసి కాలువకు అనుమతి లేదని సంబంధిత మంత్రి గజేంద్ర సింగ్ శేకవాత్ తెలంగాణ ముఖ్యమంత్రి కి మూడుసార్లు లేఖలు రాసిన విషయం బిజెపి ఎమ్మెల్యేకు తెలియకపోవడం విడ్డూరంగా ఉందన్నారు ఒక లాయర్ గా ఇతర జిల్లాల్లో భూములు విషయంలో జోక్యం చేసుకుంటున్నా ఎమ్మెల్యే తన సొంత నియోజకవర్గం లో భూములు కోల్పోతున్న నిర్వాసితుల పక్షాన నిలిచి ఎన్ని కేసులు వేశారని ప్రశ్నించారు. ఎంపీ ఎమ్మెల్యేలు ఇద్దరు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై కమిషన్లకు కక్కుర్తి పడి నిర్వాసితులకు మెరుగైన పరిహారం ఇప్పించకుండా మోసం చేయడమే కాకుండా దేశంలో ఎక్కడ లేని విధంగా నిర్వాసితులను ఆదుకుంటామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులు సంతకాలు చేయకుండా పోరాడుతుంటే వారికి మెరుగైన పరిహారం కోసం ముఖ్యమంత్రితో చర్చలు జరిపి 11 లక్షల పరిహారం ఇప్పించిన ఘనత స్వర్గయ చెరుకు ముత్యంరెడ్డి అన్నారు ప్రాజెక్టు మొదటి నుండి నిర్వాసితులకు న్యాయం చేయాలని కోర్టును ఆశ్రయించి న్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని తెలిపారు రైతులకు తామే న్యాయం చేశామని ఎంపీ ఎమ్మెల్యేలు గొప్పలు చెప్పుకోవడం మానుకొని ప్రభుత్వం నిర్వాసితులకు ఏ విధంగా న్యాయం చేస్తుందో తెలుపాలని డిమాండ్ చేశారు. నిర్వాసితులకు న్యాయం చేసే వరకు తాను పోరాటం చేస్తానని చెరుకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి .మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు అక్క స్వామి. ఉపాధ్యక్షుడు ఉప్పలయ్య బి. అనిల్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కే .నర్సింలు ,స్వామి .తిరుపతి రమేష్ .రామస్వామి .తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగ షాదిముబారక్ - కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం



జూబ్లీహిల్స్ మే 17( వాయిస్ టుడే) : జూబ్లీహిల్స్ శాసనసభ్యులు భారత రాష్ట్ర సమితి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ పండుగ వాతావరణం మధ్య జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసుఫ్ గూడ డివిజన్, వెంగళరావు నగర్ డివిజన్, శ్రీనగర్ కాలనీ డివిజన్ కు చెందిన 55 మంది లబ్ధిదారులకు రూపాయలు 5,506,380 విలువగల షాదిముబారక్ మరియు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపినాథ్ గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ దేశం లోనే ఎక్కడా లేని విదంగా మహిళల కోసం కల్యాణ లక్ష్మీ,కే.సీ.ఆర్ కిట్,షాదీ ముబారక్ వంటి పథకాలను తీసుకువచ్చి మహిళల స్వావలంబన కోసం,వారి సాధికారత కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అసలైన మహిళా బంధు గా నిలిచారని లి అన్నారు.. ఏ ఒక్క ఆడపిల్లల తండ్రి అప్పు లేకుండా పెళ్లిళ్లు చేస్తున్నారని పేర్కొన్నారు. ఆడబిడ్డల ముఖాల్లో తెలంగాణ ప్రభుత్వం చిరునవ్వు తెచ్చిందని చెప్పారు. పైసా ఖర్చు లేకుండా ఇంటికి కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ కానుకలను ప్రభుత్వం అందించడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు రాజకుమార్ పటేల్, దేదీప్య రావు, సంగీత యాదవ్, డివిజన్ అధ్యక్షులు అప్పు ఖాన్, సంతోష్, నాయకులు తన్ను ఖాన్, నర్సింగ్ దాస్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# గంగానగర్ ప్రభుత్వ పాఠశాలలో మన బస్తీ - మన బడి కార్యక్రమం

## 25.3 లక్షలతో పూర్తిచేసిన అత్యాధునిక సదుపాయాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ గారు




అంబర్ పేట:- మే 17: (వాయిస్ టూ డే): అంబర్ పేట నియోజకవర్గం గోల్నాక డివిజన్ లోని గంగా నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో "మన బస్తీ - మన బడి" కార్యక్రమంలో భాగంగా 25.3 లక్షల రూపాయల నిధులతో పూర్తి చేసిన ఆధునీకరణ పనులను ఈరోజు అంబర్ పేట ఎమ్మెల్యే శ్రీ కాలేరు వెంకటేష్ గారు ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, గౌరవ సీ ఎం శ్రీ కేసీఆర్ గారు రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చే క్రమంలో విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, ఇందుకోసం "మన బస్తీ- మన బడి" ద్వారా వేల కోట్ల నిధులతో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ తీసుకువస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగానే గంగా నగర్, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తాగునీటి వసతి, టాయిలెట్ల సౌకర్యం, విద్యుత్ సరఫరాతో పాటు విద్యార్థులకు కూర్చోడానికి బెంచీలు, టెబుల్స్ వంటి సౌకర్యాలతో పాటుగా, తరగతి గదులను సుందరంగా తీర్చిదిద్ది, భవనానికి రంగులు వేసి ముస్తాబు చేయడమే కాకుండా పిల్లలు ఆడుకోవడానికి క్రీడా పరికరాలు ఏర్పాటు చేయడంతో పాటుగా విరివిగా మొక్కలు పెంచి పాఠశాలలో ఆహ్లాదకర వాతావరణాన్ని సృష్టించడం జరిగిందని ఆయన వివరించారు. అంబర్ పేట నియోజక వర్గంలో మరిన్ని పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించి ప్రైవేటుకు ధీటుగా సిద్ధం చేయనున్నామని ఆయన తెలిపారు. నాణ్యమైన విద్యతో పాటుగా ఆహ్లాదకర వాతావరణంలో పిల్లలు చదువుకొని మరింతగా రాణించాలన్నదే తన ఆకాంక్ష అని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ గారు పేర్కొన్నారు.


ఈ కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులను, పాఠశాల ఆధునీకరణ కార్యక్రమాల్లో భాగస్వామ్యం పొందిన వారికి ఎమ్మెల్యే గారు అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాఠశాల విద్యార్థులతో పాటుగా డిఈఓ ఆర్ రోహిణి, డెప్యూటీ ఈఓఎం విజయలక్ష్మి, డెప్యూటీ ఐఓఎస్ ఎండి ఖాజా నిజాముద్దీన్, సమగ్ర శిక్ష అభియాన్ కొ ఆర్డినేటర్ ఎస్ రజిత, పాఠశాల హెడ్ మిస్ట్రెస్ కే విజయలక్ష్మి, ఎస్ఎంసి ఛైర్మన్ కె స్వరూపరాణి, సంబంధిత ఇతర అధికారులు, గంగా నగర్, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పోలీస్ స్టేషన్‌గా బోరబండ

బోరబండ: ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు, నేరాలను అరికట్టేందుకు పోలీస్ స్టేషనులను పెంచిన విషయం తెలిసిందే.. ఇందులో భాగంగా కొన్ని పోలీస్ స్టేషన్లో ఇప్పటికే సేవలందిస్తున్నాయి. ఎస్సార్ నగర్ పరిధిలో బోరబండ అవుట్ పనిచేసేది ప్రస్తుతం బోరబండ ప్రత్యేక పోలీస్ స్టేషన్‌గా కేటాయించారు. నేడు బోరబండ పోలీస్ స్టేషన్ కు స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా ఎస్ బి పనిచేస్తున్న రవికుమార్ ను కేటాయించారు. అదేవిధంగా జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో పనిచేస్తున్న రహమత్ నగర్ పోలీస్ ఔట్ పోస్ట్ ఇకనుండి మధుర నగర్ పోలీస్ స్టేషన్గా రూపాంతరం చెందింది. అయితే ఇక్కడ స్టేషన్ హౌస్ ఆఫీసర్గా శ్రీనివాస్‌ను కేటాయించారు. ప్రస్తుతం శ్రీనివాస్ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో డిఐగా విధులు నిర్వహిస్తున్నారు. కాగా త్వరలో వీరు ఇక్కడ నుండి ప్రజలకు సేవలనుంచేందుకు సిద్ధమవుతున్నారు.



మధురా నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్



బోరబండ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా అనిల్ కమ్మల



# కాలనీ సమస్యల గురించి చర్చించినా మేయర్ జక్క వెంకట్ రెడ్డి

పీర్జాదిగుడా(వాయిస్ టుడే): పీర్జాదిగుడా మున్సిపల్ మొదటి వార్డ్ కాలనీ లో అధ్యక్ష , కార్యదర్శులతో కలసి పలు కాలనీ సమస్యల గురించి చర్చించి వారితో కలిసి హెూటల్ ఎస్ వి ఎమ్ లో అల్పాహారం చేసినా మేయర్ జక్క వెంకట్ రెడ్డి , వర్కింగ్ ప్రెసిడెంట్ మనోరంజన్ రెడ్డి, తదితర బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# చెత్తకుప్పలో మహిళ తల

## హైదరాబాద్ తీగలగూడలో కలకలం

## మొండెం ఎక్కడ? ఎవరు చంపారు?

## ఖాకీల దర్యాప్తు.. మిస్సింగ్ కేసుల ఆరా

చాదర్‌ఘాట్, మే 17: చెత్తకుప్పలో.. ప్లాస్టిక్ సంచిలో.. ఓ మహిళ తల హైదరాబాద్ మూసారాంబాగ్ తీగలగూడలో సంచలనం సృష్టించింది. స్థానిక మూసీ పరీవాహ ప్రాంతంలో బుధవారం ఉదయం 8 గంటల సమయంలో జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికురాలు శాంతమ్మ చెత్తను తొలగిస్తుండగా మహిళ తల కనపడింది. వెంటనే ఆమె 100కు డయల్ చేయడంతో.. మలక్‌పేట పోలీసులు అక్కడికి చేరుకుని మహిళ తలను ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. చనిపోయిన ఆమె ఎవరు? ఆమె తల అక్కడ ఎవరు పారేశారు. ఆమె మొండెం ఏమై ఉంటుంది? అసలు ఆమెను ఎందుకు చంపి ఉంటారు? అక్కడే చంపి మొండేన్ని పక్కనున్న మూసీలో పారేశారా? లేక ఎక్కడో హత్య చేసి కేవలం తలను మాత్రమే తీగలగూడలో పడేశారా? ఇలా ఎన్నో ప్రశ్నలు. వీటన్నింటికీ సమాధానం తెలుసుకునేందుకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతురాలి తలను చూస్తే.. హత్య జరిగి కొన్ని గంటలు కూడా కానట్టు కనిపిస్తోందని, బుధవారం తెల్లవారుజామున ఆమెను చంపేసి ఉండొచ్చని వారు అభిప్రాయపడుతున్నారు. సౌత్ ఈస్ట్ ఇన్‌చార్జి అదనపు డీసీపీ ఆనంద్ పర్యవేక్షణలో మలక్‌పేట ఏసీపీ శ్యాంసుందర్, ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాసల ఆధ్వర్యంలో మూడు బృందాలు ఈ కేసు దర్యాప్తు చేస్తున్నాయి. ఒక బృందం.. మహిళ తల కనిపించిన చోట ఇతర ఆధారాలు సేకరిస్తోంది. మరో బృందం.. నగరంలోని పోలీసస్టేషన్లవారీగా నమోదైన మహిళల మిస్సింగ్ కేసుల వివరాలను సేకరించడంలో నిమగ్నమైంది. ఇంకో బృందం సీసీ ఫుటేజీలను పరిశీలిస్తోంది.

# హడలెత్తిస్తున్న భానుడు

## భద్రాద్రి జిల్లా జూలూరుపాడులో 46.4 డిగ్రీలు

## వడగాల్పులతో ఉమ్మడి వరంగల్ ఉక్కిరిబిక్కిరి

ఎండలు మండుతున్నాయి. భగభగలతో భానుడు హడలెత్తిస్తున్నాడు. మధ్యాహ్నం 12.30 నుంచి 3.30 మధ్య బయట కాలు పెట్టాలంటే జంకాల్సిన పరిస్థితి..! ఫలితంగా చాలా జిల్లాల్లో రోడ్లు నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. బుధవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వేర్వేరు ప్రాంతాల్లో వడదెబ్బతో ఏడుగురు మృతిచెందారు. భద్రాద్రి జిల్లా జూలూరుపాడులో 46.4, గరిమెళ్లపాడులో 45.4, ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఖానాపురంహవేలి పోలీసస్టేషన్ పరిధిలో 45.4, తిరుమలాయాపాలెం 44.9, లింగాలలో 44.7, పాల్వంచలో 44.5, ఖమ్మం ఎన్నెస్పీ ప్రాంతంలో 44.4డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లోనూ ఎండలు మండిపోతున్నాయి. ఉమ్మడి వరంగల్, మెదక్ జిల్లాలో వడగాల్పులు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేశాయి. పలు జిల్లాల్లో 40 డిగ్రీల కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలున్న మండలాల్లో ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించారు.

### జిల్లాల వారీగా అత్యధిక ఉష్ణోగ్రతలు..

నల్లగొండ జిల్లా నిడమనూరులో 45.3, సూర్యాపేట జిల్లా మోతె మండలం మామిళ్లగూడెంలో 45.2, జయశంకర్-భూపాలపల్లిలో 44.9, పెద్దపల్లి జిల్లాలో.. పెద్దపల్లి మండలం పాలితంలో 44.6, యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండలో 44.4, మహబూబాబాద్ జిల్లాలో 44.2, ములుగు జిల్లా తాడ్వాయిలో 44.1, మంచిర్యాల జిల్లా కాసిపేటలో 44.0 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి.





# అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడిన జూనియర్ లైన్మెన్

చేవెళ్ల (వాయిస్ టుడే): అవినీతి నిరోధక శాఖ అధికారులు ఎన్నిదాడులు చేస్తున్న ... అధికారుల్లో అవినీతి మార్పు రావడం లేదు.. రాష్టంలో ఎక్కడో ఒకచోట ప్రజలను పిడిస్తూ అధికారులు పట్టుబడుతూనే ఉన్నారు. తాజాగా రంగారెడ్డి, జిల్లా. మొయినాబాద్ మండల్ విద్యుత్ కార్యాలయంలో జూనియర్ లైన్మెన్‌గా పనిచేసే శ్రీ బి,వీరకర్ణ ..ఓ రైతు పొలంలో మీటర్ బిగించేందుకు 5 వేల రూపాయల లంచం డిమాండ్ చేశాడు దీనితో ఫిర్యాదుదారు అవినీతి నిరోధక శాఖ అధికారులను సంప్రదించారు.. ఈరోజు శ్రీ టి.ప్రతాప్ రైతు నుంచి 5 వేల రూపాయలు తీసుకుంటుండగా ఆ ని షా అధికారులు వలపన్ని పట్టుకుని నగదును సైజ్ చేశారు.. ప్రజా సేవకు నియమించ బడిన అధికారులు ఎవరు లంచమ్ అడిగిన టోల్ ఫ్రీ నంబర్ 1064కు సమాచారం ఇస్తే చర్యలు తీసుకుంటామని ఏ సి బి అధికారులు తెలిపారు...



# ముగిసిన సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు

అశ్వాపురం ,మే 17.(వాయిస్ టుడే): గ్రామీణ ప్రాంతాలలోని ప్రతిభను వెలికితీసేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలు బుధవారంతో ముగిసాయి. మండలంలోని గొందిగూడెం ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన వివిధ క్రీడా పోటీలలో గెలుపొందిన జట్లకు ఎంపీపీ ముత్తినేని సుజాత ప్రశంస పత్రాలను అందజేశారు. గ్రామీణ ప్రాంతాలలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకే సీఎం కప్ క్రీడలను నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంట వరప్రసాద్, గొందిగూడెం సర్పంచ్ పాయం భద్రమ్మ, ఎంపీటీసీ కొమరం చిట్టెమ్మ , ఎంపిఓ భూక్య శ్రీనివాస్, అశ్వాపురం హైస్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాస్, అశ్వాపురం పంచాయతీ కార్యదర్శి కృష్ణ చైతన్య, యుడిసి పద్మ పీఈటీలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# 70 ఏళ్ల వృద్దురాలికి సైతం దొరకని న్యాయం




పటాన్ చెరు(వాయిస్ టుడే): పటాన్చెరు మండల ఆఫీస్‌లో 70 ఏళ్ల వృద్దురాలికి సైతం దక్కని న్యాయం. వివరలలోకి వెళ్తే క్యాసారం గ్రామం, పటాన్చెరు మండలానికి చెందిన బుచ్చిగారి నాగమ్మ తన రెండు ఎకరాల పట్టా భూమి ధరణిలో అసైండ్ అని తప్పు రావడం తో మీసేవలో దరఖాస్తు పెట్టుకోగా పటాన్చెరు మండలం ఆఫీస్ లో సిస్టమ్ ఆపరేటర్ ఆ దరఖాస్తును పరిశీలించి సంగారెడ్డి కలెక్టరేట్ కి దరఖాస్తును పంపాల్సి ఉంటుంది. కానీ ఆ సిస్టమ్ ఆపరేటర్ ఐదు నెలల నుంచి పంపకుండా కాలయాపన చేస్తూ నన్ను తిప్పుతూ హింసిస్తున్నాడని 70 ఏళ్ల భాదితురాలు వెల్లడించింది.



# అభివృద్ధి పనులలో భాగంగా రామ్ శంకర్ నగర్‌లో పర్యటించిన కార్పొరేటర్

ఉప్పల్,మే 17 (వాయిస్ టుడే):- రామంతపూర్ డివిజన్ లోని రామ్ శంకర్ నగర్ లో ఓపెన్ నాలా పనులను రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనుల నాణ్యతలో ఎక్కడ తగ్గకుండా వీలైనంత త్వరగా ప్రజల కు ఇబ్బంది కాకుండా కాంట్రాక్టర్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ నాగేందర్,డివిజన్ అధ్యక్షులు బండారు వెంకటరావు,వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్,నాయకులు పడిగం నాగేష్,పర్రి శ్రీనివాస్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

%ళి9:07 ్రావీ, 5/17/2023ఠి ఎశీఱఎవ ఎశీఋఎ%: ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు, నేరాలను అరికట్టేందుకు పోలీస్ స్టేషనులను పెంచిన విషయం తెలిసిందే.. ఇందులో భాగంగా కొన్ని పోలీస్ స్టేషన్లో ఇప్పటికే సేవలందిస్తున్నాయి. ఎస్సార్ నగర్ పరిధిలో బోరబండ అవుట్ పనిచేసేది ప్రస్తుతం బోరబండ ప్రత్యేక పోలీస్ స్టేషన్ గా కేటాయించారు. నేడు బోరబండ పోలీస్ స్టేషన్ కు స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా ఎస్ బి పనిచేస్తున్న రవికుమార్ ను కేటాయించారు. అదేవిధంగా జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో పనిచేస్తున్న రహమత్ నగర్ పోలీస్ ఔట్ పోస్ట్ ఇకనుండి మధుర నగర్ పోలీస్ స్టేషన్గా రూపాంతరం చెందింది. అయితే ఇక్కడ స్టేషన్ హౌస్ ఆఫీసర్గా శ్రీనివాస్ ను కేటాయించారు. ప్రస్తుతం శ్రీనివాస్ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో డిఐగా విధులు నిర్వహిస్తున్నారు. కాగా త్వరలో వీరు ఇక్కడ నుండి ప్రజలకు సేవలనుంచేందుకు సిద్ధమవుతున్నారు.



కేన్స్ ఫిలిం ఫెస్టివల్ –2023 వేడుకలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. భారత్ నుంచి పలువురు సెలెబ్రిటీలు ఈ వేడుకలకు హాజరయ్యారు. తొలిసారిగా పలువురు బాలీవుడ్ భామలు కేన్స్ రెడ్ కార్పెట్‌పై దర్శనమిచ్చారు. అందాల భామ ఊర్వశి రౌటెలా స్టన్నింగ్ లుక్స్‌తో అభిమానులను అలరించింది. పింక్ డ్రెస్‌లో ఓ దేవకన్యలా మెరిసిపోయింది. ఊర్వశి తన అందంతో అలరించిన విషయం కాసేపు పక్కన పెడితే.. ఈ సందర్భంగా ఆమె తన మెడలో ధరించిన మొసళ్ల నెక్లెస్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరినీ ఆకట్టుకుంది. ఎందుకంటే ఎప్పుడూ తన ప్రత్యేకతను చాటుకునే ఆ అందాల భామ ధరించిన నెక్లెస్‌లో ఉన్నది సాధారణ డిజైన్ కాదు. గతంలో మనం ఎన్నడూ చూడని ప్రత్యేక డిజైన్. బంగారు మొసళ్లతో ఆ నెక్లెస్‌ను డిజైన్ చేశారు. రెండు మొసళ్లను మెడలో వేలాడేసుకున్నట్లుగా ఆ నెక్లెస్ ఉన్నది. ఆ నెక్లెస్‌కు మ్యాచింగ్ ఇయర్ రింగ్స్‌ను కూడా ఊర్వశి ధరించింది.

## కేన్స్‌లో మెరిసిన అందాల భామ ఊర్వశి రౌటెలా



‘డీజే టిల్లు’తో మంచి పేరు సంపాదించుకున్నాడు సిద్ధూ జొన్నలగడ్డ. ఇక ఎలాంటి పాత్రలోనైనా అద్భుతంగా నటించగలదు సమంత. ప్రస్తుతం వీరిద్దరికి సంబంధించిన ఓ వార్త సోషల్‌మీడియాలో వైరలవుతోంది.

త్వరలోనే సమంత ‘ఖుషి’తో ప్రేక్షకుల ముందుకు రానుంది. దీని తర్వాత సామ్ ఈ యంగ్ హీరో సినిమాలో నటించనుందని అంటున్నారు. నందినీ

## సమంతతో సిద్ధూ జొన్నలగడ్డ..


రెడ్డి దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కనుందట. గతంలో నందినీ రెడ్డి దర్శకత్వంలో సమంత రెండు సినిమాల్లో నటించిన సంగతి తెలిసిందే. ఇక వీళ్లిద్దరి హ్యాట్రిక్ మూవీగా ఇది రానుందని టాక్ వినిపిస్తోంది. అందులో సిద్ధూ జొన్నలగడ్డ హీరోగా నటించనున్నారని ప్రచారం జరుగుతోంది. పూర్తి స్థాయి కామెడీ చిత్రంగా ఇది రానున్నట్లు సమాచారం. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రాలేదు కానీ.. వార్త మాత్రం నెట్టింట తెగ షేర్ అవుతోంది. దీనిపై నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. వీరిద్దరు స్క్రీన్ పంచుకుంటే కావలసినంత ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుందంటూ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.



## వినోద థారంగం



ఎస్ ఆర్ కే ప్రొడక్షన్స్ బ్యానర్ పై కట్ల రాజేంద్ర ప్రసాద్ దర్శకత్వంలో శ్రీనివాస్ రెడ్డి కర్రి నిర్మిస్తున్న చిత్రం “తారంగ”. షూటింగ్ పూర్తిచేసుకుని పోస్టి ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. ఈ సందర్భంగా తెలుగు ఫిలింగ్ చాంబర్‌లో మీడియా సమావేశంలో సీనియర్ హీరో సుమన్ మాట్లాడుతూ... ఈ సినీమా బాగా వచ్చింది. తక్కువ సమయంలోనే చిత్రం పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమైంది. ఈ సినీమా బృందం కృషి వల్లనే తక్కువ సమయంలోనే షూటింగ్ పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమైంది. ఈ చిత్రం నిర్మాత శ్రీనివాస్ రెడ్డి కర్రి ఒక మంచి పాత్ర పోషించాడు. ఈ సినీమాలో కథ, మాటలు, ఫైట్స్ ప్రేక్షకులను రంజింప చేస్తాయి. ఎక్కడ రాజీ పడకుండా చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రానికి మ్యూజిక్, కొరియోగ్రఫీ, స్క్రీన్‌ప్లే కట్ల రాజేందర్‌ప్రసాద్ చాలా అద్భుతంగా అందించారు. ఈ సినీమాలో హీరోలుగా నటించిన కట్ల ఇమ్మార్చెల్, కట్ల డాండి బాగా నటించారు” అన్నారు!!



## అలాంటి పాత్రలు చేయడానికి అంగీకరించలేదు

## కలర్స్ స్వాతి

బుల్లితెర ఆడియన్స్‌ను తన సరదా మాటలతో అలరించి ఆ తర్వాత వెండితెరపై మెరిసింది కలర్స్ స్వాతి. తెలుగులోనే కాకుండా దక్షిణాది భాషల్లో తనదైన నటనతో మెప్పించింది. త్వరలోనే ‘మంత్ ఆఫ్ మధు’తో పలకరించనుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ తొలినాళ్లను గుర్తుచేసుకుంది. “కెరీర్ ప్రారంభంలో చాలా ఒడుదొడుకులు ఎదుర్కొన్నాను. ‘ఆడవారి మాటలకు అర్థాలే వేరులే’ లో వెంకటేష్ లాంటి అగ్ర హీరోకు మరదలిగా నటించాను. ఆ సినిమా సూపర్ హిట్ అయింది. ఆ తర్వాత ఎక్కువగా మరదలి పాత్రలే వచ్చాయి. సైడ్ క్యారెక్టర్లు చేయడం ఎందుకని తిరస్కరించాను. గ్రాఫ్ కొంచెం డల్‌గా అవుతుంది అనుకునే సమయానికి మంచి హిట్ వచ్చేది. ‘కార్తికేయ’, ‘స్వామిరారా’.. వంటి సినిమాల్లో నటించినందుకు చాలా ఆనందంగా ఉంది. ‘డేంజర్’ సినిమా చేసినప్పుడు నాపై చాలా రూమర్స్ వచ్చాయి. కానీ వాటిని నేను అసలు పట్టించుకోలేదు. అవి రూమర్స్ అని తెలిసినప్పుడు వాటి గురించి ఆలోచించాల్సిన అవసరం లేదని నా అభిప్రాయం” అని చెప్పింది.



తనదైన వ్యాఖ్యలతో ఎప్పుడూ వార్తల్లో నిలుస్తుంటారు బాలీవుడ్ నటి కంగనా రనౌత్. తన సహజ వ్యక్తిత్వం, వ్యాఖ్యల వల్ల దాదాపు రూ.30 నుంచి 40 కోట్ల వరకూ ఆదాయాన్ని కోల్పోయినట్లు ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా కొందరు రాజకీయ నాయకులు, దేశ వ్యతిరేక శక్తులపై వ్యతిరేక స్వరాన్ని వినిపించడం వల్ల ప్రకటనల్లో నటించే అవకాశం లేకుండా చేశారని ఆరోపించారు. ఈ క్రమంలో 20–25 ప్రకటనలు తాను కోల్పోయినట్లు తెలిపారు. ‘నేను ఏం చెప్పాలనుకుంటున్నానో అదే చెబుతాను. ఒకవేళ దాని వల్ల డబ్బు కోల్పోతే అలాగే జరగనీయండి’ అంటూ సామాజిక మాధ్యమ వేదిక ట్విటర్ అధినేత ఎలన్ మస్క్ తాజాగా వ్యాఖ్యానించారు. ఆయన వ్యాఖ్యలను ఉద్దేశించి ఇన్‌స్టా వేదిక కంగన పోస్ట్ పెట్టారు. “ఇదే నిజమైన వ్యక్తిత్వం. నిజమైన స్వేచ్ఛ, విజయం. హిందూయిజం గురించి అనుకూలంగా మాట్లాడటం, కొందరు రాజకీయ నాయకులను విమర్శించటం, దేశవ్యతిరేక శక్తులపై గళమెత్తడం వల్ల 20–25 ప్రకటనల్లో నటించే అవకాశాన్ని నేను కోల్పోయా. రాత్రికి రాత్రే కొందరు ఒప్పందాలను రద్దు చేసుకున్నారు. వీటి ద్వారా ఏడాదికి రూ.30–40 కోట్ల ఆదాయం వచ్చేది. కానీ, ఇప్పుడు నేను స్వేచ్ఛ జీవిని. నేను చెప్పాలనుకున్నది చెప్పకుండా ఎవరూ ఆపలేరు. అలాగని పనిగట్టుకుని ఒక అజెండా పెట్టుకుని మాట్లాడతానని కాదు. భారతదేశ సంస్కృతి, సమగ్రతను వ్యతిరేకించే బహుళజాతి సంస్థల అధినేతలపై కచ్చితంగా మాట్లాడతా. ఈ విషయంలో ఎలన్ మస్క్‌ను అభినందించకుండా ఉండలేను. ప్రతి ఒక్కరూ తమ బలహీనతలను ప్రదర్శిస్తారు. కనీసం ధనవంతులైనా డబ్బు గురించి ఆలోచించకూడదు” అని కంగనా రనౌత్ అన్నారు.

## వాళ్లకు వ్యతిరేకంగా మాట్లాడటం వల్ల 40కోట్లు పోయాయి



## మారేడుమిల్లి ఫారెస్ట్‌లో పుష్పరాజ్ టీం..

టాలీవుడ్ మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ పుష్ప.. ది రూల్. సుకుమార్ –అల్లు అర్జున్ కాంబినేషన్‌లో పుష్ప.. ది రైజ్‌కు సీక్వెల్‌గా వస్తున్న ఈ మూవీ మరోసారి బాక్సాఫీస్ రికార్డులను బద్దలు కొట్టేందుకు రెడీ అవుతోంది. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా గురించి ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. ప్రస్తుతం పుష్పరాజ్ టీం మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో ఉంది. అల్లు అర్జున్ సహా ఇతర యాక్టర్ల మధ్య వచ్చేయాక్షన్ సన్నివేశాలను ఈ చిన్న షెడ్యూల్‌లో చిత్రీకరిస్తున్నట్టు ఇన్‌సైడ్ టాక్. మారేడుమిల్లితోపాటు ఒడిశా పరిసర ప్రాంతాల్లో తాజా షెడ్యూల్ కొనసాగుతోంది. ఈ షెడ్యూల్ తర్వాత బన్నీ టీం నయా షెడ్యూల్‌లో భాగంగా విదేశాలకు వెళ్లనుంది. యూరప్‌తోపాటు బ్యాంకాక్‌లో కీలక సన్నివేశాలను షూట్ చేయబోతున్నారని సమాచారం.షూటింగ్ లొకేషన్‌లో ఫారెస్ట్ ఆఫీసర్లతో ఫహద్ ఫాసిల్ అండ్ సుకుమార్ టీం ఉన్న స్టిల్స్ కొన్ని నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి.

## జైపూర్‌లో జూన్ 3న శర్వానంద్ వివాహం

టాలీవుడ్ బ్యాచ్‌లర్ హీరోల్లో ఒకడైన శర్వానంద్ ఓ ఇంటివాడు కాబోతున్నాడని తెలిసిందే. జనవరిలో హైదరాబాద్‌లో శర్వానంద్–రక్షితారెడ్డి (సాఫ్ట్‌వేర్ ఇంజినీర్) నిశ్చితార్థం కూడా జరిగింది. తాజాగా శర్వానంద్ రాయల్ వెడ్డింగ్ వివరాలు బయటకు వచ్చాయి. తాజా అప్‌డేట్ ప్రకారం రాజస్థాన్ జైపూర్‌లోని లీలా ప్యాలెస్ వీరిద్దరి వెడ్డింగ్‌కు వేదిక కానుంది. ప్యాలెస్‌లో రెండు రోజుల పెళ్లి వేడుకలు జరగనున్నాయి. జూన్ 2న మెహిందీ ఫంక్షన్ నిర్వహించనున్నారు. జూన్ 3న వివాహ వేడుక జరుగనుండగా.. టాలీవుడ్‌కు చెందిన పలువురు సెలబ్రిటీలు వేడుకలో సందడి చేయబోతున్నార.

